తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి

ఆదివారం 24 మే 2026 | పేజీలు : 8

Follow :





## యాదాద్రి ఆధ్యాత్మిక వైభవాన్ని మరింత పెంచేందుకు ప్రభుత్వం కృషి

### సీఎంపై కేటీఆర్ పిచ్చి ప్రేలాపనలు మానుకోవాలి:ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

**యాదాద్రి, కరస్పాండెంట్ మే 23 (జనంసాక్షి):** యాదాద్రి ఆధ్యాత్మిక వైభవాన్ని మరింత పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం యాదాద్రి పుణ్యక్షేత్రంలో నిర్వహించిన వేద పాఠశాల భవన నిర్మాణ సముదాయానికి భూమి పూజా కార్యక్రమం మరియు రూ.100 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాల్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రి అభివృద్ధి, ఆధ్యాత్మిక వైభవాన్ని మరింతగా పెంపొందించే దిశగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు రాష్ట్ర ఆధ్యాత్మిక అభివృద్ధికి మరింత దోహదపడతాయని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఎటువంటి హంగు ఆర్భాటాలు లేకుండా సాదాసీదాగా కొనసాగిందని, ఆలేరు, భువనగిరి సాగునీటి ప్రాజెక్టులకు నిధులను అందించి రైతుల కష్టాలను తీర్చుతున్నాడని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు, సన్న బియ్యం, రెండువందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలు అందించాలని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పై కేటీఆర్ పిచ్చి ప్రేలాపనలు మానుకోవాలని అన్నారు. ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్లు దండుకున్నారని నా ఫోను కూడా ట్యాపింగ్ చేశారని అన్నారు. అయ్యపాలనలో షాడో గా ఉండి రాష్ట్రాన్ని దోచుకున్నాడని అన్నారు.

## రైతు పండించిన ప్రతి గింజా కొనుగోలు చేస్తాం

- ○తరుగు పేరుతో ఇబ్బంది పెడితే సహించేది లేదు
- ○అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలి
- ○ఐకేపీ కేంద్రాల తనిఖీలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మాడుగులపల్లి, మే 23 (జనంసాక్షి):** నియోజకవర్గంలోని రైతులు పండించిన ప్రతి గింజనూ మద్దతు ధరతో కొనుగోలు చేస్తామని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు మాడుగులపల్లి మండలంలోని పాములపాడు, చిరుమర్తి, ఆగమోత్కూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన మిగతా 2లో

## సాంకేతిక యుగంలో మానసిక సమతుల్యత ముఖ్యం

### ప్రముఖ సైకాలజిస్ట్ రాజేశ్వరి జాస్తి




వార్తా లోపలి పేజీలో

## చెక్ పోస్టుల వద్ద నిఘా కట్టుదిట్టం..

○అక్రమ రవాణా జరగకుండా పూర్తిస్థాయిలో కట్టడి.. ○పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం కార్పొరేషన్, మే 23 (జనంసాక్షి)** అక్రమ రవాణా జరగకుండా పూర్తిస్థాయిలో కట్టడి చేయడానికి చెక్ పోస్టుల వద్ద నిఘా కట్టుదిట్టం చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. శనివారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కల్లూరు డివిజన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. సరిహద్దు నుండి ఇసుక అక్రమంగా రవాణా చేసే వాహనాలపై (ట్రాక్టర్లు, టిప్పర్లు) చట్టపరమైన కేసులు నమోదు చేసి సీజ్ చేయాలన్నారు. గంజాయి రవాణాను అడ్డుకోవడానికి స్థానిక పోలీసులతో పాటు టాస్క్‌ఫోర్స్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. అదేవిధంగా రేషన్ బియ్యం అక్రమంగా ఇతర రాష్ట్రాలకు లేదా మిల్లులకు తరలకుండా గోదాములు, వాహనాలపై నిఘా పెంచి, కఠినమైన కేసులు నమోదు చేయాలన్నారు. అక్రమ రవాణాకు పాల్పడే వారిపై నాన్-బైలబుల్ కేసులు పీడీ యాక్ట్ అమలు చేయాలన్నారు.పండుగల సమయంలో చట్టవిరుద్ధంగా పశువుల రవాణా, వధింపులు జరగకుండా జిల్లా సరిహద్దుల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద వాహనాల విస్తృత తనిఖీలు చేయన్నారు. ప్రజల్లో అవగాహన కల్పించడం, సమాచారం ఇచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచడం చాల కీలకమన్నారు.సమావేశంలో ఏసీపీ వసుంధర యాదవ్, ఏసీపీ సాంబరాజు, ఇన్స్పెక్టర్ శ్రీహరి, ముత్తులింగం, సర్వయ్య, ఎస్సై లు పాల్గొన్నారు.



## ఆధునిక కాలంలో అంతర్జాలంలో అబలలు

- ○అర్ధరాత్రి 'బోల్డ్'చాటింగ్ లో 45 ఏళ్లు దాటిన మహిళలు..
- ○హైదరాబాద్, బెంగళూరులో నెలకు 10కి పైగా కేసులు నమోదు..
- ○ఉద్యోగం, కుటుంబం రెండు విస్మరించొద్దు..

**మణుగూరు, మే 23 (జనంసాక్షి):** ఆధునిక సాంకేతికత అంది పుచ్చుకున్న స్మార్ట్‌ఫోన్ చేతిలో ఉంటే చాలు.. ప్రపంచాన్నే చుట్టేయొచ్చు. కానీ, అదే ఫోన్ కొన్నిసార్లు నిండు జీవితాల్లో చిచ్చు పెడుతోంది. ఎంతో మంది ప్రాణాలకు ముప్పు కలుగుతోంది. కష్టాల్లో ఉన్నప్పుడు కుటుంబానికి అండగా నిలవాల్సిన వారి విచక్షణను హరించి వేస్తోంది. నగరంలో ఇటీవల వెలుగుచూస్తున్న కొన్ని క్రైమ్ సంఘటనలు, కౌన్సిలింగ్ సెంటర్లకు వస్తున్న కేసులు చూస్తుంటే సమాజం మిగతా 2లో

# ఆధునిక కాలంలో అంతర్జాలంలో అబలలు

ఎటు వైపు వెళ్తోందనే ఆందోళన కలగక మానదు. తాజాగా వెలుగులోకి వస్తున్న డిజిటల్ క్రైమ్ మూలాలు పరిశీలిస్తే.. 40 దాటిన కొందరు మహిళలు క్షణికానందం కోసం, 'నా క్వాలిటీ టైమ్' అనే భ్రమలో పడి జీవితాలను ఎలా రోడ్డున పడేసుకుంటున్నారో స్పష్టమవుతోంది.

**అపరిచితులతో అర్ధరాత్రి చాటింగ్‌లు:**

సమయం తిరిగిరాదు ఎంతో విలువైందో నష్టపోయినవారికి తెలుస్తోంది.ఇవాళ చాలా మంది చరవాణి చేతిలో ఉంటే ఈ ప్రపంచాన్నే మరిచిపోతున్నారు. 45 ఏళ్ల ఇల్లాలు.. ఫోన్ పట్టుకుని అపరిచితులతో 'బోల్డ్', 'అడల్ట్' చాటింగ్‌లలో మునిగిపోవడం ఏ రకమైన సంస్కృతి?రాత్రి ఒంటిగంట దాటింది.. ఇంట్లో భర్త ఆర్థిక ఇబ్బందులతో తీవ్ర అనారోగ్యంతో మంచానపడ్డాడు. పక్కనే పిల్లలు రేపటి భవిష్యత్తుపై నమ్మకంతో నిద్రపోతున్నారు. ఆ సమయంలో వారికి ధైర్యం చెప్పి, అండగా ఉండి టీనేజ్‌లో ఉన్న పిల్లలకు తల్లి ప్రవర్తనే రోల్ మోడల్ గా చూస్తారు అలాంటిది అర్ధరాత్రి పరాయి వ్యక్తులతో అసభ్యకరమైన సంభాషణలు చేయడం కుటుంబానికే కాదు, ఆమె వ్యక్తిత్వానికీ తీవ్ర నష్టం చేకూరుస్తోంది. ఇది ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థించదగిన విషయం కాదు.మనని చూసి ఆదర్శంగా చెప్పుకొనే మన పిల్లల పరిస్థితి ఏమిటి..??

**నెలకు 10కి పైగా కేసులు:**

ఆన్‌లైన్ వేదికగా సాగే బోల్డ్ చాటింగ్‌లు అవతలి వారికి ఆధారాలు ఎప్పటికీ ప్రైవేట్ కావనే కనీస నిజాన్ని సదరు మహిళలు గ్రహించలేక పోతున్నారు. అవతలి వ్యక్తి ఫేక్ ప్రొఫైల్ కావచ్చు లేదా సైబర్ నేరగాడు కావచ్చు.స్క్రీన్‌షాట్లు, స్క్రీన్ రికార్డింగ్‌లు: చాటింగ్ సమయంలో షేర్ చేసే ఫొటోలు, వీడియోలు, సంభాషణలు క్షణాల్లో రికార్డ్ అవుతాయి. వాటి నుంచి రక్షణ ఎక్కడ ఉంది.ఇదే అదునుగా బ్లాక్‌మెయిల్ దందా:"మీ భర్తకు చూపిస్తాం, బంధువులకు పంపుతాం" అంటూ లక్షలాది రూపాయలు డిమాండ్ చేసే ముఠాలు నగరంలో పొంచి ఉన్నాయి. పరువు గాల్లోకి హైదరాబాద్,బెంగుళూరు నగరంలో నెలకు సగటున 10కి పైగా ఇలాంటి బ్లాక్‌మెయిల్ కేసులు సైబర్ క్రైమ్ పోలీసుల వరకు వస్తున్నాయి. కేవలం రెండు నిమిషాల చాటింగ్ ముచ్చట.. 20 ఏళ్లుగా కాపాడుకుంటూ వచ్చిన కుటుంబ పరువును బజారున పడేస్తోంది...ఒక్క క్షణం ఆలోచించండి...

**ఒంటరితనానికి తప్పుడు దారే పరిష్కారమా?**

ఎవరి జీవితం వారిదే అనుకుంటే బంధాలకు చోటు ఇవ్వొద్దు.అది కావాలంటే బాధ్యతగా నడుచుకోవటమే..

మనిషిని జంతువు నుంచి వేరు చేసేది విచక్షణే. శారీరక కోరికలు, మానసిక ఒత్తిళ్లు అందరికీ ఉంటాయి. కానీ పెళ్లి అనే పవిత్ర వ్యవస్థకు, కుటుంబ బంధాలకు కట్టుబడి ఉండడమే నిజమైన సంస్కారం. భర్త నీడలో ఉంటూ, ఆయన తిండి తింటూ, ఆయన నిద్రపోయాక వెనకనుంచి ఇలాంటి ద్రోహానికి ఒడిగట్టడం సరైనది కాదు.భర్తకు ఆరోగ్యం బాగోలేనప్పుడు, బాధ్యత మరిచినప్పుడు భార్య మానసిక ఒత్తిడికి, డిప్రెషన్‌కు లోనవడం సహజమే. కానీ దానికి పరిష్కారం పరాయి మగవాళ్లతో అర్ధరాత్రి చాట్ చేయడం సరికాదు.సమస్యలు ఉన్నప్పుడు వివేకంతో ఆలోచించాలి. ఒంటరితనం అనిపిస్తే పుస్తకాలు చదవడం, దైవచింతన, స్నేహితులతో మాట్లాడడం లేదా అవసరమైతే సైకాలజిస్టును కలిసి కౌన్సిలింగ్ తీసుకోవాలి. అంతే తప్ప, దారి తప్పి 'నాకు వేరే ఆప్షన్ లేదు' అనడం స్వయంకృత అపరాధమే అవుతుంది." అని మానసిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**పిల్లల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం:**

తల్లి రాత్రి పూట మేల్కొని ఫోన్ చూస్తూ నవ్వుతుంటే టీనేజ్ పిల్లలు గమనించకుండా ఉంటారా? తల్లి ప్రవర్తనే పిల్లలు ఆదర్శంగా తీసుకుంటారు. రేపు వారు కూడా ఇదే బాట పడితే తప్పు ఎవరిది? ఇల్లు చక్కదిద్దాల్సిన తల్లే తప్పుదారి పడితే ఆ కుటుంబం పూర్తిగా చిన్నాభిన్నమైపోతుంది. ఇవాళ చాలా మంది యువతి యువకులలో 40 దాటిన పెళ్లి చేసుకోవటానికి ఇష్టపడటంలేదు. ఇలాంటి సంఘటనలు దగ్గరగా చూడటం వల్ల ఒంటరిగా జీవించడమే మేలు అనుకుంటున్నారు.

**సానుభూతి కాదు.. సరిదిద్దడం ముఖ్యం!**

మారుతున్న సమాజాన్ని సాకుగా చూపి తప్పును ఒప్పు చేయలేం. తప్పు ఎప్పటికీ తప్పే. కష్టాలు వచ్చాయని తప్పుడు దారిని ఎంచుకునే లాజిక్‌ను సమాజం అంగీకరించదు. ఒకవేళ భర్తతో కలిసి జీవించలేని పరిస్థితి ఉంటే ధైర్యంగా విడాకులు తీసుకుని గౌరవంగా బతకాలి. అంతే కానీ, ఒకే ఇంట్లో ఉంటూ నమ్మకద్రోహానికి పాల్పడడం క్షమార్హం కాదు.ఇలాంటి ఇల్లాళ్లు ఇకనైనా ఫోన్ పక్కన పెట్టి.. పక్కనున్న భర్తకు, పిల్లల భవిష్యత్తుకు బాటలు వేయడమే సంస్కారం. సైబర్ ముఠాల చేతిలో చిక్కి జీవితాలను నాశనం చేసుకోకముందే విచక్షణతో వ్యవహరించడం ఎంతో అవసరం. ఉద్యోగం అనేది బతకడానికి అదే జీవితం కాదు.భార్య పిల్లల తో సమయాన్ని గడపడం ఎంతో ముఖ్యమని కుటుంబమే జీవితమని మరిచిపోవద్దు..

## రైతు పండించిన ప్రతి గింజా కొనుగోలు చేస్తాం

ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ఆయన అధికారులతో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కల్పించిన వసతులు, ధాన్యం కొనుగోలు ప్రక్రియ, తూకాలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చిన స్థానిక రైతులతో నేరుగా మాట్లాడి, క్షేత్రస్థాయిలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల పక్షపాతేనని, రైతాంగాన్ని ఆదుకోవడమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యతని పేర్కొన్నారు ఐకేపీ సెంటర్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా అన్ని రకాల చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రైతులను మోసం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఎవరైనా తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదని, నిబంధనల ప్రకారం నిర్ణీత తేమ శాతం ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని కు సూచించారు ముఖ్యంగా తూకాల విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని స్పష్టం చేశారు కార్యక్రమంలో పాల్గొన్నవారు ఈ ఆకస్మిక తనిఖీలో ఆర్డీఓ రమణారెడ్డి, తాసిల్దార్ సరోజ పావని,ఏపీఎం మధు సూదన్, ఐకేపీ సీసీలు, వీఓఏలు, వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక సర్పంచులు కునుకుంట్ల అంజయ్య, అండెం రేణుక యాదయ్య, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు రైతులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలి

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గ్రామ సర్పంచ్ మల్లెపాక సాయిబాబా**



**తుంగతుర్తి, మే 23 (జనంసాక్షి)**

తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తుంగతుర్తి గ్రామ సర్పంచ్ మల్లెపాక సాయిబాబా అన్నారు, శనివారం విలేకరులతో మాట్లాడుతూ సూర్యాపేట తుంగతుర్తి ప్రాంతం లో ని 11మండలాల కు కలిపి కేవలం ఒక్కటే ఫైర్ స్టేషన్ ఉందని తుంగతుర్తి ప్రాంతం లో అగ్ని ప్రమాదం జరిగితే సూర్యాపేట నుండి ఫైరింజన్ వచ్చే లోపే జరగాల్సిన నష్టం జరుగుతుంది అని అన్నారు వేసవి లో ప్రమాదాలు ఎక్కువ జరిగితే సిబ్బంది చేతులు ఎత్తేస్తున్నారు అన్నారు, తుంగతుర్తి నియోజకవర్గంలో ఏదైనా అగ్నిప్రమాదం జరిగినప్పుడు దూరంగా ఉన్న సూర్యాపేట నుండి ఫైర్ ఇంజన్ వచ్చేటప్పటికి జరగాల్సిన నష్టం జరిగిపోతుందని అన్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి ప తుంగతుర్తి లో ఫైర్ స్టేషన్ విషయం లో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.

## ధాన్యం కొనుగోలు చేయాలంటూ రైతుల నిరసన

**నల్ల బ్యాచ్‌లతో ఆందోళన.ధాన్యం తగలబెట్టి ఆగ్రహం వ్యక్తం**

**జనం సాక్షి ప్రతినిధి /ఆలేరు(మే 23)**

రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆలేరు మండలం శారజీపేట గ్రామంలో శనివారం రైతులు నిరసన కార్యక్రమం చేపట్టారు. గ్రామ శాఖ అధ్యక్షులు బండ మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆందోళనలో రైతులు నల్ల బ్యాచ్‌లు ధరించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గ్రామంలోని కొనుగోలు కేంద్రం వద్ద పెద్ద ఎత్తున చేరుకున్న రైతులు, రోజుల తరబడి ధాన్యం కొనుగోలు జరగకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాలు, ఎండల కారణంగా ధాన్యం తడిసి రంగు మారిపోతుందని, అయినప్పటికీ అధికారులు కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడం లేదని ఆరోపించారు. ఈ సందర్భంగా నిరసనకు ప్రతీకగా కొంత ధాన్యాన్ని తగలబెట్టి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. రైతుల కష్టం విలువ లేకుండా పోతుందని, మద్దతు ధర ప్రకటించినప్పటికీ కొనుగోలు కేంద్రాల్లో సరైన సదుపాయాలు లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని మండిపడ్డారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తూకం యంత్రాలు, హమాలీల కొరత, టార్పాలిన్లు లేకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే అధికారులు స్పందించి గ్రామంలో పెండింగ్‌లో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, బీఆర్ఎస్ నాయకులు, యువజన నాయకులు, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.




## ఎస్పిఆర్ ఫ్రీ కోచింగ్ తో టీజీ పాలిసెట్ లో స్టేట్ ర్యాంకులు







**కొండమల్లేపల్లి, మే 23 (జనంసాక్షి):**

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని పాత వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ లోని ఎస్పిఆర్ పాఠశాల యాజమాన్యం ప్రోత్సాహంతో మండలంలోని వివిధ విద్యార్థులకు ఫ్రీ పాలిసెట్ కోచింగ్ తో పాటు అనుపమజ్జులైన ఉపాధ్యాయుల చేత ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉచిత కోచింగ్, స్టడీ మెటీరియల్, మాక్ టెస్టులతో పాలిసెట్ తరగతులు నిర్వహించారు. ఫలితంగా టీజీ పాలిసెట్ లో నలుగురు విద్యార్థులు స్టేట్ ర్యాంకులు సాధించారు. బచ్చనబోయిన శ్రీనిజ 115 మార్కులతో రాష్ట్రస్థాయిలో 206 ర్యాంకు, విడియాల గాయత్రి 106 మార్కులతో రాష్ట్రస్థాయిలో 679 ర్యాంకు, పగిడిమర్రి శ్రీలాస్య 110 మార్కులతో రాష్ట్రస్థాయిలో 777 ర్యాంకు, ఈద తన్విష్ ప్రేమ్ చంద్ 110 మార్కులతో రాష్ట్రస్థాయిలో 781 ర్యాంకులు సాధించారు. ఎస్పిఆర్ పాఠశాల ఉచిత కోచింగ్ తో టీజీ పాలిసెట్ లో రాష్ట్ర ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఎస్పిఆర్ పాఠశాల చైర్మన్ డాక్టర్ హిమవంత్ రెడ్డి, కరస్పాండెంట్ ఎన్. రాంరెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ కె. వరప్రసాద్, ప్రిన్సిపాల్ పి. సునీత రెడ్డిలు స్టేట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అభినందించారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మంచి క్రమశిక్షణ, ప్రభుత్వ ఉద్యోగాలు సాధించే విధంగా ఎస్పిఆర్ పాఠశాల చొరవ తీసుకుంటుందని తెలిపారు. అదేవిధంగా నల్గొండలోని మా ఎస్పిఆర్ హైస్కూల్ విద్యార్థి అవినాష్ టీజీ పాలిసెట్ లో రాష్ట్ర ప్రథమ ర్యాంకు సాధించినట్టు తెలిపారు.

## మాడుగులపల్లిలో ఘనంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసి, మజ్జిగ పంపిణీ చేసిన కాంగ్రెస్ శ్రేణులు: ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**

**మాడుగులపల్లి, మే 23( జనంసాక్షి):**

రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు మాడుగులపల్లి మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై, కేక్ కట్ చేసి సంబరాలను ప్రారంభించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బాణసంచా కాల్చి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ నినాదాలు చేశారు ప్రస్తుత ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని సాధారణ ప్రజలు, బాటసారుల కోసం కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున స్వీట్లు, చల్లటి మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజానేతగా, నిరంతరం నియోజకవర్గ, రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు ఈ వేడుకల్లో మాజీ జడ్పీటీసీ పుల్లెంల సైదులు, స్థానిక సర్పంచ్ ఆర్గూరి నరేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల వెంకన్న, నాయకులు గడ్డం పురుషోత్తం రెడ్డి, కల్లు శ్రీనివాస్ రెడ్డి, చేపూరి సత్యనారాయణ, ఉగ్గిడి సత్యనారాయణ, మాడుగుల జానకి రాములు,దైద కృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన యువకుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

### మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకుల సందర్శన

**జనం సాక్షి ప్రతినిధి /ఆలేరు టౌన్ మే 23:**
ఆలేరు పట్టణానికి చెందిన పులిపలుపుల మహేష్ కుమారుడు పులిపలుపుల రాఘవ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రాఘవ నివాసానికి వెళ్లిన ఆమె కుటుంబ సభ్యులను ఓదార్చి, వారి బాధను పంచుకున్నారు. ఈ ఘటన ఎంతో బాధాకరమని పేర్కొంటూ, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు. పార్టీ తరపున కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పట్టణ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొని రాఘవ చిత్రపటానికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.కార్యక్రమంలో పట్టణ బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అధిక దిగుబడులు సాధించిన రైతులకు శాలువాలతో సత్కారం



**భూదాన్ పోచంపల్లి, మే 23 (జనంసాక్షి):**
మండలంలోని అంతమ్మగూడెంలో శుక్రవారం గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో యాసంగి పంటలో ఎకరాకు 100 నుంచి 110 బస్తాల వరకు అధిక దిగుబడి సాధించిన సుమారు 15 మంది రైతులను సర్పంచ్ గుమ్మి జంగారెడ్డి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కరువు ప్రాంతంగా పేరున్న అంతమ్మగూడెంలో రైతులు అధిక దిగుబడులు సాధించడం అభినందనీయమన్నారు. ఈసారి వర్షాలు సమృద్ధిగా కురవడంతో వర్షపు నీటి ఆధారంగా మంచి దిగుబడులు వచ్చాయని తెలిపారు. అలాగే ఈ ప్రాంతానికి మెహర్‌నగర్ నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందిస్తే మరింత విస్తీర్ణంలో సాగు చేయవచ్చన్నారు. భూములు ఉన్నప్పటికీ నీటి సౌకర్యం లేక చాలామంది రైతులు సాగు చేయలేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి అధికారులకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బండ మురహరి, వార్డు సభ్యులు వల్లూరి అండాలు కుమార్, రావుల కవిత పాండు, రావుల రఘు, రావుల లింగస్వామి, రావుల రవి, చందన శ్రీకాంత్, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల తిరుమలేష్, వైస్ చైర్మన్ వస్పరి జహంగీర్, రావుల పావని, వస్పరి నవీన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక యుగంలో మానసిక సమతుల్యత ముఖ్యం

### ప్రముఖ సైకాలజిస్ట్ రాజేశ్వరి జాస్తి

**భూదాన్ పోచంపల్లి, మే 23 (జనంసాక్షి):** డిజిటల్ యుగంలో విద్యార్థులు మానసిక సమతుల్యతను కాపాడుకోవడం ఎంతో ముఖ్యమని ప్రముఖ సైకాలజిస్ట్ రాజేశ్వరి జాస్తి అన్నారు. మండలంలోని దేశ్‌ముఖి గ్రామ పరిధిలో గల విజ్ఞాన్స్ యూనివర్సిటీ లో శనివారం నిర్వహించిన యువ కార్నివాల్ 2026 లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైకాలజీ, ఏ.ఎస్.హెచ్ సంయుక్త ఆధ్వర్యంలో ది ఫ్లూయిడిటీ ఆఫ్ లైఫ్ థీమ్‌తో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఏఐ ప్రభావం, మానసిక ఆరోగ్యం గురించి అవగాహన కల్పించారు. ఫ్యాన్సీ డ్రెస్, పోస్టర్ మేకింగ్, ఫోటోగ్రఫీ, పోయెట్రీ తదితర పోటీలు ఆకట్టుకున్నాయి. విజేతలకు బహుమతులు అందజేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం



**అశ్వారావుపేట మే 23, (జనంసాక్షి):**
అశ్వరావుపేట మండలంలోఎమ్మెల్యే జారె ఆదినారాయణ విస్తృతంగా పర్యటించారు ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం పురోగతిని పరిశీలించారు.గత సంవత్సరం ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా మండలంలోని పాత రెడ్డిగూడెం గ్రామపంచాయతీని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి అర్హులైన ప్రతి కుటుంబానికి 100 శాతం ఇండ్ల మంజూరు జరిగిందని తెలిపారు అయితే కొన్ని కుటుంబాలు అనివార్య కారణాల వల్ల ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించకపోవడం అసంపూర్తి నిర్మాణాలు మరికొన్ని చోట్ల నిర్మాణ పనులు నెమ్మదిగా కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రత్యేక సమావేశం నిర్వహించారు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ చక్కని అవకాశాన్ని ప్రతి లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకొని త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని సూచించారు.ఇందిరమ్మ ఇల్లు ప్రతి పేద కుటుంబానికి ఆత్మగౌరవానికి ప్రతీక అని ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు అధికారులు కూడా లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో సహకరించి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, మండల అధ్యక్షులు చిన్నం శెట్టి సత్యనారాయణ, జిల్లా నాయకులు తుమ్మా రాంబాబు, మహాత్మా ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ వాసవి క్లబ్ జోన్ చైర్మన్ జల్లిపల్లి దేవరాజు, పోలీస్ ఎస్ఐ దేవి సింగ్,స్థానిక సర్పంచ్ ఉమ్మల, వెంకటరమణ,పసుపులేటి రాము, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనహృదయనేతకు జన్మదిన శుభాకాంక్షలు

**కనగల్లు, మే 23 (జనంసాక్షి)**




పేదల పెన్నిధి, జనహృదయనేత రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి మండల నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ధర్వేశిపురం ఎల్లమ్మ అమ్మవారి ఆలయ సన్నిధిలో నాయకులు,కార్యకర్తలు పాల్గొని మంత్రి పేరున గోత్రనామార్చన చేయించారు. బాణాసచాలు కాల్చి భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఏ సభ్యులు కే రాజు రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు జి అను పురెడ్డి, ఎక్స్ జెడ్పిటిసి లునర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, చిట్ల వెంకటేశం మాజీ చైర్మన్ సిహెచ్ వెంకట్ రెడ్డి, సర్పంచులు మురళీధర్ గౌడ్ భారత కవిత వెంకటేశం, కటికనేని నళిని వెంకటేశ్వరరావు, పోషమల్ల సురేష్, చిలక రాజు సునీత వెంకటేష్, మాజీ సర్పంచ్ నర్సింగ్ కృష్ణయ్య గౌడ్, గోలి నర్సిరెడ్డి, గోలి జగాల్ రెడ్డి, మెరుగు శివయ్య, డి వెంకట్ రెడ్డి, డి నరేందర్ రెడ్డి బోగారి రాంబాబు, బిక్షం యాదవ్, పోచమల్ల లింగయ్య, రమణారెడ్డి, పోనుగోడు ఉపసర్పంచి మార్గం సత్యనారాయణ, బి రాజశేఖర్ రాజాలు, సైదులు, శ్రీశైలం, కరీం, పాపయ్య డి శివకుమార్, బిశ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ సరఫరాపై నిరంతర పర్యవేక్షణ

**బూర్గంపహాడ్ మే 23 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం లో విద్యుత్ సరఫరా విషయంలో ట్రాన్స్కో అధికారులు నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారు. పారిశ్రామిక వాడ సారపాకలో ఇప్పటికే 20 ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేసి ఈ ప్రాంత వినియోగదారులకు కరెంటు సరఫరాలో కోతలు లేకుండా ఎప్పటికప్పుడు లోవోల్టేజీ, హైవోల్టేజీ సమస్యపై విద్యుత్ సిబ్బందిపై ఆరాతీస్తూ ట్రాన్స్కో డీఈ జీవన్ కుమార్ ఏడీఈ నర్సింహారావు, ఏఈ ఉపేందర్లతో కలిసి రాత్రి సమయాల్లో పర్యవేక్షణ చేస్తున్నారు. సారపాకలో ట్రాన్స్ఫార్మర్ల లోడు ఎక్కువగా ఉండటంతో పాటు ట్రిప్ అవుతుండటంతో విద్యుత్ సిబ్బందిచే మరమ్మతులు చేపడుతూ, ఫీజులు పోయిన చోట వాటిని వేయిస్తూ వినియోగదారులకు కరెంటు సరఫరాలో ఇబ్బంది లేకుండా చర్యలు చేపడుతున్నారు. శుక్రవారం రాత్రి ట్రాన్స్కో సిబ్బంది ట్రాన్స్ఫార్మర్ల వేడిని తగ్గించేందుకు నీటితో తడిపే చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు కిందపడి వలస కార్మికుడు మృతి

**భూదాన్ పోచంపల్లి, మే 23 (జనం సాక్షి):**
పట్టణ కేంద్రంలోని నాగార్జున రైస్ మిల్లులో పని చేస్తున్న బీహార్ రాష్ట్రానికి చెందిన వలస కార్మికుడు సునీల్ రిషిదేవ్ ప్రమాదవశాత్తు కిందపడి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. ఎస్ఐ భాస్కర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. సురేన్ రిషిదేవ్ తన తమ్ముడు సునీల్ రిషిదేవ్‌తో పాటు మరికొందరితో కలిసి రెండు నెలల క్రితం ఉపాధి కోసం పోచంపల్లికి వచ్చి రైస్ మిల్లులో పనిచేస్తూ సమీపంలోని గదుల్లో నివసిస్తున్నారు. ఈ నెల 22న మద్యం సేవించిన సునీల్ రిషిదేవ్ రాత్రి నిచ్చెన ద్వారా కిందికి దిగే క్రమంలో ప్రమాదవశాత్తు కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే తోటి కార్మికులు భువనగిరి ఏరియా ఆసుపత్రికి, అనంతరం గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఈ నెల 23 ఉదయం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ భాస్కర్ రెడ్డి తెలిపారు.

## ప్రాణాలతో చెలగాటమా?

- మోత్కూర్-తిరుమలగిరి ప్రధాన రహదారి పక్కన సబ్‌స్టేషన్ అజాగ్రత్త
- భద్రతా చర్యలు లేక ప్రజల్లో భయం ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది



**మోత్కూరు మే 23 (జనంసాక్షి):**
మోత్కూర్ నుంచి తిరుమలగిరికి వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్ తీవ్ర అజాగ్రత్తకు నిదర్శనంగా మారిందని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ ప్రధాన రహదారి పక్కనే ఉన్న సబ్‌స్టేషన్ వద్ద సరైన భద్రతా చర్యలు లేకపోవడం ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. సబ్‌స్టేషన్ చుట్టూ సేఫ్టీ గోడలు పూర్తి స్థాయిలో లేకపోవడం, కొన్ని చోట్ల గోడలు దెబ్బతిన్న పరిస్థితిలో ఉండటం, హెచ్చరిక బోర్డులు కనిపించకపోవడం వంటి సమస్యలు ప్రమాదాలకు ఆహ్వానం పలుకుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. విద్యుత్ సంబంధిత ప్రాంతం కావడంతో ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశముందని ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చిన్నారులు, పశువులు, రహదారిపై నడిచే ప్రయాణికులు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఎక్కువగా ఉందని స్థానికులు చెబుతున్నారు. రాత్రి వేళల్లో అక్కడ సరైన లైటింగ్ సదుపాయం కూడా లేకపోవడంతో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోందని పేర్కొంటున్నారు. వర్షాకాలంలో పరిస్థితి ఇంకా దారుణంగా ఉంటుందని, నీరు నిల్వ ఉండడం వల్ల విద్యుత్ ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రధాన రహదారి కావడంతో నిత్యం భారీ వాహనాలు, స్కూల్ బస్సులు, ద్విచక్ర వాహనాలు పెద్ద సంఖ్యలో ఈ మార్గంలో ప్రయాణిస్తుంటాయి. ఇలాంటి ప్రదేశంలో ఉన్న సబ్‌స్టేషన్ వద్ద కనీస భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి సబ్‌స్టేషన్ చుట్టూ పటిష్టమైన సేఫ్టీ గోడలు నిర్మించడంతో పాటు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, రాత్రి వేళల్లో లైటింగ్ సదుపాయం కల్పించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని ప్రజలు సూచిస్తున్నారు.

## భద్రాచలం నుండి పుష్కారాలకు ప్రత్యేక బస్సు డిపో మేనేజర్ జంగయ్య



భద్రాచలం మే 23 (జనంసాక్షి) భూపాలపల్లి జిల్లాలో జరిగే సరస్వతి అంత్య పుష్కరాలకు వెళ్లే ప్రయాణికులకు భద్రాచలం డిపో నుండి ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ పి జంగయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 27 వ తేదీ బుధవారం రాత్రి 10 గంటలకు డీలక్స్ బస్సు భద్రాచలం బస్టాండు నుంచి బయలు దేరి గురువారం ఉదయం పుష్కర స్నానం అనంతరం బయలుదేరి మధ్యాహ్నం 12 గంటలకు భద్రాచలం చేరుకుంటుందన్నారు. ఈ బస్సు కు టికెట్ ధర పెద్దలకు రూ. 1000, పిల్లలకు రూ. 600 ఉంటుందని ఆయన తెలిపారు. సరస్వతి అంత్య పుష్కరాలకు వెళ్లే ప్రయాణికులు ఇట్టి సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 9553990399, 9390612253 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ఆయన తెలిపారు.

## జీతం జానెడు.. పని భారం బారెడు..

### 6వ రోజుకు చేరిన ఐకెపి వివోఏ ల నిరవధిక సమ్మె.



బూర్గంపహాడ్ మే 23 (జనంసాక్షి) ఐకెపి వివోఏ ల పరిస్థితి దయనీయంగా ఉన్నదని జీతం జానెడు.. పని భారం బారెడు అన్న చందాన మా బ్రతుకులు ఉన్నాయని వివోఏలు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఐకెపి వివోఏ ల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) సెర్ప్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె లో భాగంగా వి ఒ ఎ ల న్యాయమైన కోరికలు తీర్చాలని మండల కేంద్రమైన బూర్గంపహాడ్ లో ఎంపీడీవో కార్యాలయం ముందు ఐకెపి వివోఏ లు చేస్తున్న నిరవధిక సమ్మె 6వ రోజుకు చేరింది. అకుంఠిత దీక్షతో సాగుతున్న నిరవధిక సమ్మెలో వివోఏ లు మాట్లాడుతూ మే నెల ఎండల్లోనూ, అకాల వర్షాలు, గాలి దుమారాలు లెక్కచేయక, సొంత వారి ఇండ్లలో జరిగే వేడుకలకు కూడా వెళ్లకుండా దీక్షను కొనసాగిస్తున్నామని, ఎండ తీవ్రతకు తట్టుకోలేక కొంతమంది వివోఏలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ప్రభుత్వం తమ డిమాండ్లను ఒప్పుకొనే వరకు సమ్మెను కొనసాగిస్తామని అన్నారు. కష్టానికి తగ్గ ఫలితం లేదని, వివోఏ లకు 26,000 వేల గౌరవ వేతనం, పీఆర్సి అమలు చేయాలని, వివోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రమాద భీమా 20 లక్షలు చెల్లించాలని, ఆరోగ్య భీమా 10 లక్షలు కల్పించాలని, అర్హులైన వివోఏ లను సిసిలుగా ప్రమోషన్ కల్పించాలన్నారు. వివోఏలకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ట్యాబులు ఇచ్చి నెట్ సౌకర్యం కల్పించాలని, ఆన్లైన్ రిపోర్ట్ లు చేయమని, గ్రేడింగ్ పద్ధతిని రద్దు చేయాలని, వివోఏ జీతాలు వివోఏ ల ఎకౌంట్లోనే వేయాలని, అభయ హస్తం డబ్బులు పొదుపు సంఘాలకు ఇవ్వాలని, అర్హులైన వివోఏలను సీసీలుగా ప్రమోషన్ ఇవ్వాలని, జీవో నంబర్ 58 ని సవరించాలని, వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వి ఒ ఎ ల మండల అధ్యక్షురాలు నిర్మల, కోశాధికారి సావిత్రి, పద్మ, శ్రీ లక్ష్మీ, సుబ్బమ్మ, రాంచందర్ లతో పాటు మండలంలోని 62 వివోఏ లు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి దొంగతనం..

## మహిళ మెడలో బంగారు గొలుసు అపహరణ!

బూర్గంపహాడ్ మే 23 (జనంసాక్షి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం మోరంపల్లి బజర లో ఇంటిముందు నిద్రిస్తున్న మహిళ మెడలో నాంత్రాడు దొంగిలించిన ఘటన శుక్రవారం రాత్రి జరిగినది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన కోటేశ్వరమ్మ శుక్రవారం రాత్రి కుటుంబసభ్యులతో కలిసి ఇంటి ముందు నిద్రిస్తున్నది. అర్ధరాత్రి దాటాక గుర్తుతెలియని వ్యక్తి ఈమె మెడలో నాంత్రాడు దొంగిలించాడు. ఇది గమనించి కేకలు వేయడంతో కుటుంబసభ్యులు నిద్రలేచారు. అప్పటికే దొంగ పరారయ్యాడు. ఘటనా స్థలాన్ని పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్, బూర్గంపహాడ్ ఎస్సై మేడా ప్రసాద్ శనివారం ఉదయం పరిశీలించి బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ఉపాధి హామీ కూలీల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బందెల వెంకయ్య



ఖమ్మం రూరల్, మే 23 (జనంసాక్షి): ఉపాధి హామీ కూలీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, రోజుకు రూ.600 కూలి చెల్లించాలని ఏఐపీకేఎంఎస్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి బందెల వెంకయ్య డిమాండ్ చేశారు. శనివారం ఖమ్మం రూరల్ మండలం కాశిరాజుగూడెం గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భూమిలేని కూలీలకు సంవత్సరానికి రూ.12 వేల జీవన భృతి అందించడంతో పాటు రైతు భరోసా కల్పించాలని కోరారు. ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ఏప్రిల్, మే నెలల్లో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు 50 శాతం అదనపు కూలి చెల్లించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఉపాధి పని ప్రదేశాల్లో తాగు నీరు, టెంట్లు, మెడికల్ కిట్లు, వైద్య సౌకర్యాలు వంటి కనీస వసతులు కల్పించాలని అన్నారు. ఉపాధి హామీ పథకానికి తగిన నిధులు కేటాయించి సంవత్సరానికి 200 రోజుల పని కల్పించడంతో పాటు ప్రతి కూలీకి జీవిత బీమా అందించాలని కోరారు. నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించి కూలీలకు ఆర్థిక భరోసా కల్పించాలని పేర్కొన్నారు. జి.రామ్.జీ పథకం కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసమే తీసు కొచ్చారని,ఆ పథకాన్ని రద్దు చేసి పాత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేసి వరి నాట్లు, కోతలు, కలుపు తీత వంటి వ్యవసాయ పనులకు కూడా చట్టాన్ని అమలు చేయాలని కోరారు. ఫోటో మానిటరింగ్ విధానాన్ని రద్దు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐపీకేఎంఎస్ పాలేరు డివిజన్ ప్రధాన కార్యదర్శి రెంటాల యాదగిరి, జిల్లా నాయకుడు వీర్ల వెంకట అప్పారావు, మహంకాళి ఉప్పలయ్య, ఈర్ల సీతక్క, మాలాది వెంకట్ రాములు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఆసుపత్రి కార్మికుల జిల్లా మహాసభను

## జయప్రదం చేయండి

కల్లూరు మే 23(జనంసాక్షి) ఈనెల 25 సోమవారం మధ్యాహ్నం రెండు గంటల నుండి కల్లూరు లోని విజ్ఞాన్ పాఠశాలలో జిల్లా ఆసుపత్రుల కార్మికుల సంఘం మహాసభ జరుగుతుందని ఏఐటీయూసీ నాయకులు వేము రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని పలు ప్రాంతీయ వైద్యశాలలలో పనిచేస్తున్న పేషంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్ ,శానిటేషన్ వర్కర్లు , కనీస వేతనం చట్టం అమలు చేయాలని చట్ట ప్రకారం నాలుగు పండుగ సెలవులు నాలుగు జాతీయ సెలవులు 20 రోజులకు ఒకటి చొప్పున 23 ఆర్జిత సెలవులు మంజూరు చేయాలని, రెండు జతల యూనిఫామ్ ఇవ్వాలని కార్మికులకు నాన్ ప్రాఫిట్ బోనస్ కింద ఒక నెల జీతం ఇవ్వాలని తదితర కార్మికుల సమస్యలపై ఈ మహాసభల్లో తీర్మానం చేయడం జరుగుతుందని తెలిపారు. మహాసభకు ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ హాజరుకానున్నట్లు వారితోపాటు జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు లక్ష్మీనారాయణ పలువురు నాయకులు హాజరు కానున్నట్లు వేము రాంబాబు తెలిపారు .ఈ కార్యక్రమాన్ని ఆసుపత్రి కార్మికులందరూ జయప్రదం చేయాలని కోరారు.



### ఆరవ రోజుకు చేరుకున్న ఐకెపి, వివోఏ ల నిరవధిక సమ్మె

కల్లూరు మే 23(జనం సాక్షి) కల్లూరు లోని ఐకెపి కార్యాలయం వద్ద ఐకెపి వివో ఏలు ఆధ్వర్యంలో 18వ తేదీ నుంచి జరుగుతున్న నిరవధిక సమ్మె శనివారంనాటికి 6వ రోజుకు చేరుకుంది. కనీస వేతన చట్టం అమలు చేయాలని, హెచ్ ఆర్ పాలసీ అమలు పరచాలని, నేరుగా వేతనం వివోఏల ఖాతాలో జమ చేయాలని, అర్హత కలిగిన వివో ఏ లను సీసీలుగా పదోన్నతి కల్పించాలని, ,58 జీవోను సవరించాలని, కోరుతూ ఐకెపి కార్యాలయం ముందు నిరవధిక సమ్మె చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వివోఏల సంఘం అధ్యక్షులు వేము నాగమణి, కార్యదర్శి కే. నీలవేణి, నాయకులు రమాదేవి, విజయలక్ష్మి, శ్రీదేవి ,దేవమణి ,మల్లిక, వెంకట్రావమ్మ ,అరుణ, రజిత ,సుమలత, పద్మ, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## యువత డ్రగ్స్ కి దూరంగా ఉండాలి

### న్యాయ అవగాహన సదస్సులో న్యాయమూర్తి శివనాయక్




భద్రాచలం మే 23 (జనంసాక్షి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- యువత డ్రగ్స్ కు, చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలని న్యాయ అవగాహన సదస్సులో ప్రథమ శ్రేణి న్యాయమూర్తి శివ నాయక్ అన్నారు. శనివారం జాతీయ యూత్ డే సందర్భంగా దక్షిత డీ అడిక్షన్ సెంటర్లో మండల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి ఆధ్వర్యంలో భద్రాచల పట్టణంలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ డ్రగ్స్ భూతాన్ని తరిమి కొట్టాలనే లక్ష్యంతో చదువుకొని జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. వివిధ చట్టాల కోసం అవగాహన కల్పిస్తూ, విద్యార్థి దశనుండే చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ప్రతీ ఒక్కరు చట్టాలు తెలుసుకొని భాద్యత కలిగిన పౌరులుగా ఉండాలన్నారు. యువత డ్రగ్స్ విష వలయంలో చిక్కుకొని భవిష్యత్ అంధకారం చేసుకోరాదని హితవు పలికారు. విద్యార్థులు క్రమశిక్షణ కలిగిన జీవితాన్ని కలిగి చదువులో ముందంజ వేయాలని నేటి యువత చేతిలోనే దేశ భవిష్యత్ ఉందని, ఉచిత న్యాయ సహాయం అందించడమే లీగల్ సర్వీసెస్ ముఖ్య ఉద్దేశ్యమని ఉన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాదులు పేరాల వెంకటేశ్వర్లు, పడిసిరి శ్రీనివాసరావు, పామరాజు తిరుమలరావు, పట్టణ యస్. ఐ. శ్యామ్ ప్రసాద్, దక్షిత డ్రగ్స్ డీ అడిక్షన్ సెంటర్ శ్రీకాంత్, ఓల్డ్ ఏజ్ హోమ్ నిర్వాహకురాలు సరోజినీ, యువత తదితరులు పాల్గొన్నారు.




## పాలిసెట్ ఫలితాలలో త్రివేణి విద్యార్థులకు స్టేట్ ర్యాంకులు

**ఖమ్మం, (జనంసాక్షి) :**

ఈరోజు విడుదలైన తెలంగాణ పాలిసెట్ ఫలితాల్లో ఖమ్మం నగరానికి చెందిన త్రివేణి పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ విజయకేతనం ఎగుర వేశారని పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తెలియజేస్తూ విజేతలకు అభినందనలు తెలియజేశారు. వీరిలో సాయి దీక్షిత్ 120మార్కులకు గాను 118మార్కులతో రాష్ట్రస్థాయి 35వ ర్యాంక్,114 మార్కులతో గోపాలకృష్ణ 116 వ ర్యాంక్ ,హేమంత్ పవన్ కుమార్ 111 మార్కులతో 282వ ర్యాంక్, హరిచందన 110 మార్కులతో334 ర్యాంక్, రోహిత్ కృష్ణ 113మార్కులతో 441 ర్యాంక్ , హర్షవర్ధన్ 105 మార్కులతో 779 వ ర్యాంక్, ధీరజ్ 110 మార్కులతో 843వ ర్యాంక్×,సాధించారు. ఈ ఫలితాలలో 100 పైన మార్కులు సాధించిన విద్యార్థుల 8 మంది, 90 పైన మార్కులు సాధించిన విద్యార్థులు 16 మంది 5000 లోపు ర్యాంకులు సాధించిన విద్యార్థులు 20 మంది ఉన్నారని తెలియజేశారు.పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు అన్ని పోటీ పరీక్షల్లో అత్యున్నత ఫలితాలను సాధించగలిగెలా తీర్చిదిద్దుతామని తెలిపారు. అదేవిధంగా పాలిసెట్ లో ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులకు స్వీట్స్ తినిపించి పుష్ప గుచ్ఛం ఇచ్చి సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమం లో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని విజేతలను అభినందించారు.

## పాలేరులో "షాడో పాలన" ఆరోపణలు

### సర్పంచ్ అధికారాల్లో జోక్యం..

### గ్రామాభివృద్ధి అడ్డుకుంటున్నారంటూ ఆర్మీ రవి ఆరోపణ



**తిరుమలాయపాలెం, (జనంసాక్షి) :**

పాలేరు నియోజకవర్గంలో "షాడో ఎమ్మెల్యేలు" వ్యవహరిస్తూ ఎన్నికైన ప్రజాప్రతినిధుల అధికారాల్లో జోక్యం చేసుకుంటున్నారని సుద్ధవాగు తండా గ్రామ సర్పంచ్ బానోత్ రవి (ఆర్మీ రవి) ఆరోపించారు. తిరుమలాయపాలెం మండలంలో శనివారం గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.గ్రామానికి రావాల్సిన అభివృద్ధి నిధులను అడ్డుకోవడం, గ్రామపంచాయతీ పనులు జరగకుండా అధికారులపై ఒత్తిడి తేవడం జరుగుతోందన్నారు. ఉపాధి హామీ పథకంలో కూడా సర్పంచ్‌కు సమాచారం ఇవ్వకుండా పనులు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. "సర్పంచ్ మాట వినొద్దు.. మా మాటే వినాలి" అంటూ కొందరు మండల అధికారులకు ఫోన్ల ద్వారా ఒత్తిడి తీసుకువస్తున్నారని తెలిపారు.రాజకీయ జోక్యాల కారణంగా గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి పూర్తిగా కుంటుపడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం "షాడో ఎమ్మెల్యే"గా వ్యవహరిస్తున్న వ్యక్తి గతంలో తన హత్యకు కుట్ర పన్నారని కూడా ఆరోపించారు. ఈ విషయంపై సంబంధిత అధికారులకు ఇప్పటికే ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తన ప్రాణాలకు ముప్పు ఉన్నప్పటికీ గ్రామ ప్రజల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తానన్నారు.గ్రామపంచాయతీ వ్యవస్థను బలహీనపరిచే చర్యలపై ప్రభుత్వం, ఉన్నతాధికారులు వెంటనే స్పందించి విచారణ చేపట్టాలని, ఎన్నికైన ప్రజాప్రతినిధులకు చట్టబద్ధ రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.



## అనాథగా మారిన వృద్ధుడికి అన్నం ఫౌండేషన్ అంత్యక్రియలు

**ఖమ్మం, (జనంసాక్షి) :**

ఖమ్మం నగరంలోని ముస్తఫానగర్ పరికముక్కుల కాలనీకి చెందిన యార్లగడ్డ గోవర్ధన్‌రావు (70) ఎండదెబ్బతో మృతి చెందారు. సమాచారం అందుకున్న వన్‌టౌన్ పోలీసులు మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించి భద్రపరిచారు. పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.మృతుడి భార్య గతంలోనే మృతి చెందగా, కుమారుడు హరీష్ మతిస్థిమితం లేని స్థితిలో ఉండటంతో అంత్యక్రియలు నిర్వహించే వారు లేకపోయారు. దీంతో పోలీసులు అన్నం ఫౌండేషన్‌ను సంప్రదించారు.అన్నం ఫౌండేషన్ సభ్యులు వన్‌టౌన్ కానిస్టేబుల్ శ్రీనివాసదాస్, ఆసుపత్రి సిబ్బంది, స్థానిక నాయకుల సమక్షంలో మృతదేహాన్ని స్వీకరించి తెల్లవస్త్రంలో చుట్టి, పూలదండలతో నివాళులర్పించారు. అనంతరం మల్లేపల్లి వైకుంఠధామంలో దహన సంస్కారాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ ఎల్ వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంగన్వాడీ పనులు పునఃప్రారంభించిన:సర్పంచ్ మంటిపల్లి మణిమాల

**నాంపల్లి, మే 23 (జనంసాక్షి)**

మండల పరిధిలో గల మల్లపురాజుపల్లి గ్రామంలో గతంలో అంగన్వాడీ పనులు శంకుస్థాపన చేసి స్లాప్ వేసి ఆగిపోయిన పనులను ఈ ఎల్ వి పౌండేషన్ చైర్మెన్ భాస్కర్ సహకారంతో శనివారం పనులను పునః ప్రారంభించిన మల్లపురాజుపల్లి సర్పంచ్ మంటిపల్లి మణిమాల ఈ సందర్భంగా ఈ ఎల్ వి భాస్కర్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తూ గతంలో పనులు ప్రారంభించి బిల్లులు రాక భావన నిర్మాణ పనులుఆగిపోవడంతో ఈ విషయాని ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మెన్ భాస్కర్ దృష్టికి తీసుకెళ్లడంతో పూర్తి బరోసా ఇచ్చి భవన నిర్మాణానికి కావలసిన ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇవ్వడంతో ఇచ్చి నేడు పనులు ప్రారంభించమని అన్నారు,ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గజ్జల యాదగిరి రెడ్డి, అంగన్వాడీ టీచర్ కడారి అంజలి,మంటిపల్లి శ్రీశైలం, వట్టికోటి యాదగిరి, గొడ్డటి ముత్యం, చెన్నోజు వెంకట చారి తదితరులు పాల్గొన్నారు.



## రైతులు వరి పంట కొయ్యకాలను కాల్చవదు : మండల వ్యవసాయ అధికారి బి.రాజు

**మునగాల, మే 23(జనంసాక్షి):**

వరి కొయ్యకాలను రైతులు కాల్చవద్దని మండల వ్యవసాయాధికారి బి. రాజు తెలిపారు. మండల పరిధిలోని గణపవరం గ్రామంలోని కొంతమంది రైతులతో ఆయన కలిసి వరి కొయ్య కాలును కాల్చడం వలన జరిగే నష్టాలను శనివారం రైతులకు వివరించడం జరిగింది. కాల్చడం వలన నేలలో ఉండే మిత్ర సూక్ష్మ జీవులు చనిపోతాయని, నేలలో ఉన్న ఆర్గానిక్ కార్బన్ శాతం తగ్గిపోయి, భూమి సారవంతం తగ్గిపోతుందని తెలిపారు. భూమి గట్టిపడిపోతుందని, విలువైన పోషకాలు తగ్గిపోతాయని, వాయి కాలుష్యం పెరిగిపోతుందని, పంటకు మేలు చేసే మిత్ర పురుగులు చనిపోతాయని, వేసవిలో వడగాలకు మంటలు వేగంగా అంటుకొని ప్రమాదాలకు కారణం అవుతాయని సూచించారు. అంతేగాకుండా పొగ వలన రహదారులలో ఆక్సిడెంట్ లు, పొగ వలన ఆరోగ్య సమస్యలు వస్తాయని, మంటలు అదుపు తప్పితే పక్క పొలాలకే కాకుండా, విద్యుత్ తీగలు, చెట్లు, గడ్డివాములు, ఇల్లు, విలువైన సంపద కాలిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. వరి కొయ్యలను నేలలో రోటవేటర్, శ్రేడ్డర్ లాంటి పరికరాలను ఉపయోగించి కలిపి దున్నితే సేంద్రియ ఎరువుగా ఉపయోగపడుతుందన్నారు. వేస్ట్ డీకంపోజర్ ని వాడి త్వరగా భూమిలో కుళ్లింప చేసినట్లయితే భూమికి కావాల్సిన సేంద్రియ పదార్థంతో పాటు అనేక రకాల పోషకాలు భూమికి, పంటకు అందుబాటులోకి వస్తాయని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గణపవరం గ్రామ సర్పంచ్ అమరబోయిన మట్టయ్య, వ్యవసాయ విస్తరణ అధికారి మహిత, గ్రామపంచాయతీ సెక్రటరీ వీరారెడ్డి, రైతులు రాధాకృష్ణ, కృష్ణయ్య, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దు :ఎమ్మెల్యే కుంభం

**వలిగొండ, మే 23 (జనంసాక్షి)**

మండల కేంద్రంలోని హనుమాన్, లక్ష్మీ నర్సింహ రైస్ మిల్లులను భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మిల్లర్లతో మాట్లాడి ధాన్యం కొనుగోలు, నిల్వలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించిన ధాన్యం మిల్లుల్లో నిల్వ ఉండటానికి ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వం సీఎంఆర్ రైస్‌ను కొనుగోలు చేయకపోవడమేనని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సకాలంలో సీఎం ఆర్ రైస్‌ను కొనుగోలు చేసి ఉంటే ప్రస్తుతం ఈ పరిస్థితి ఏర్పడేదే కాదన్నారు.ధాన్యంలో నల్లమచ్చ, తాలు వంటి సమస్యల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైస్ మిల్లర్లకు అండగా ఉంటుందని, అదే సమయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని మిల్లర్లకు స్పష్టం



చేశారు.తరుగు పేరుతో రైతులకు ఇబ్బందులు కల్పించవద్దని సూచించారు. రైతులు ధాన్యాన్ని మిల్లులకు తరలించే ప్రక్రియలో ఎలాంటి సమస్యలు ఎదురైనా స్థానిక నాయకులు అందుబాటులో ఉండి సమన్వయంతో వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులకు, నాయకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు , మిల్లర్ల ,పాల్గొన్నారు.

## డిల్లెం బల్లెం అంటు బోనమెత్తిన కురుమలు

- అత్యంత వైభవంగా మొదటి వార్షికోత్సవం
- కురుమల ఆరాధ్య దైవం బీరప్ప, కామరతి అమ్మవార్లు

**అన్నపురెడ్డిపల్లి మే 23 ( జనంసాక్షి )**

కురుమల ఆరాధ్య దైవం బీరప్ప,కామరతి దేవాలయం నూతన ఆలయం రాజపురం గ్రామంలో గత సంవత్సరం ఎంతో సుందరంగా నిర్మించుకుని ఆలయంలో విగ్రహ ప్రతిష్ట చేసి మహా జాతరను నిర్వహించారు. దానిలో భాగంగా ఈ సంవత్సరం తొలి వార్షికోత్సవం శనివారం ఎంతో ఘనంగా నిర్వహించారు.ఆలయంలో ఉదయం మామిడి తోరణాలు కట్టినారు.అనంతరం అర్చకులు ఆలయంలో భక్తుల సమక్షంలో హోమం,అభిషేకం చేసారు.ప్రతి కురుమ ఇంటి నుండి ఆడబిడ్డలు బోనం ఎత్తుకొని ఆలయం దగ్గరకు వెళ్లి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు చేసారు.అనంతర మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి సుమారు 300



మందికి అన్నదానం చేసారు.ఈ కార్యక్రమంలో దండి రాము,చింతల కేశవులు,సత్యం,సానిక శ్రీను,శుసి,చక్రధర్, ఎసుబాబు, సుధాకర్, అప్పయ్య, శ్రీను, సులోచన, రజిత, శ్రావణి, వెంకటకుమారి,సీత,నాగమణి,రంజిత,గణేష్, వెంకటనరసమ్మ,వెంకటేశ్వరావు, చెన్న కేశవలు తదితరులు పాల్గొన్నారు.



# పంట అవశేషాలను కాల్చొద్దు

## కూసుమంచి ఏడీఏ ఎం.సతీష్

**ఖమ్మం రూరల్, మే 23 (జనంసాక్షి):**
రైతులు పొలాల్లో పంట అవశేషాలను, ముఖ్యంగా వరి కోత అనంతరం మిగిలే మొండికాళ్లు, ఇతర వ్యర్థాలను కాల్చ కుండా జాగ్రత్తలు తీసుకోవాలని కూసుమంచి సహాయ వ్యవసాయ సంచాలకులు ఏ డి ఏ ఎం.సతీష్ సూచించారు. శనివారం ఖమ్మం రూరల్ మండలం అరేకోడు గ్రామ పంచాయతీ పరిధిలో పంట వ్యర్థాల దహనం దుష్ప్రభావాలు అనే అంశంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ సతీష్ మాట్లాడుతూ, పంట వ్యర్థాలను కాల్చడం వల్ల భూమిలోని మిత్ర పురుగులు, సూక్ష్మజీవులు నశించి భూసారం దెబ్బతింటుందని తెలిపారు. అలాగే వ్యర్థాల దహనం వల్ల వెలువడే పొగ వాయు కాలుష్యానికి కారణమై ప్రజలు శ్వాసకోశ సంబంధిత వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. పంట అవశేషాలను తగులబెట్టే బదులు వాటిని భూమిలోనే కుళ్లబెట్టి సేంద్రియ ఎరువులుగా వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. ఈ విధానం ద్వారా భూమి సారవంతంగా మారడమే కాకుండా పంట దిగుబడులు కూడా మెరుగుపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల వ్యవసాయ అధికారి ఏ ఓ జే. ఉమా నాగేశ్, ఎం.వి. పాలెం వ్యవసాయ విస్తరణ అధికారి ఏ ఈ ఓ వి. వంశీ, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### భద్రాచలంలో ఉచిత సమ్మర్

# క్రికెట్ కోచింగ్ శిబిరం

**భద్రాచలం మే 23 (జనంసాక్షి)**
హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్సీఏ) ఆధ్వర్యంలో భద్రాచలం కాలేజీ గ్రౌండ్‌లోని చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీ వద్ద ఉచిత సమ్మర్ క్రికెట్ కోచింగ్ శిబిరం ఈనెల 24 నుంచి, నిర్వహిస్తున్నట్లు హెచ్సీఏ ఉమ్మడి ఖమ్మం జిల్లా సెక్రటరీ చెరుకూరి వెంకట్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతానికి చెందిన ప్రతిభావంతులైన యువ క్రీడాకారులను గుర్తించి, వారికి నాణ్యమైన క్రికెట్ శిక్షణ అందించడం ద్వారా జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో రాణించేలా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రికెట్ ప్రతిభను వెలికి తీసేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. భద్రాచలం లో నిర్వహిస్తున్న ఈ సమ్మర్ ఫ్రీ క్రికెట్ కోచింగ్‌లో కోచ్‌లు చరణ్ తేజ, రవితేజ, శ్రీకాంత్, శిక్షణ అందిస్తున్నారని తెలిపారు. చిన్నారులు, యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని క్రికెట్‌లో మెరుగైన నైపుణ్యాలు సాధించాలని చెరుకూరి వెంకట్ కోరారు.

# గ్రామ దీపికల సమ్మెకు సిపిఎం మద్దతు

## సిపియం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం

**వైరా మే 23 జనంసాక్షి**
గ్రామ దీపికలు తమ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన రిలే నిరాహార దీక్షలు. గ్రామ దీపికల వేతనాలు పెంచడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని వారు చేస్తున్న ఆందోళనకు సిపిఎం పూర్తి మద్దతు తెలుపుతుంది.సిపియం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం తెలిపారు. గ్రామ దీపికలు గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సమాఖ్యల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రతి గ్రామంలో మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి వారిచేసే సేవలు. ప్రభుత్వ పథకాల అమలులో గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం, మహిళా సంఘాలను బలోపేతం చేయడం వంటి బాధ్యతలను వారు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. అయితే ఇంత కీలకమైన సేవలు అందిస్తున్న గ్రామ దీపికలకు తగిన వేతనాలు లేకపోవడం, ఉద్యోగ భద్రత కల్పించకపోవడం బాధాకరం. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామ దీపికల సమస్యలను



పరిష్కరించాలి. వేతనాలను పెంచడంతో పాటు వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.గ్రామ దీపికల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం జరుగుతున్న సమ్మెకు సిపిఎం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోంది. ఎండ తీవ్రత ఉన్న వాళ్లు టెంట్లు కింద సమ్మె చేస్తున్న ప్రభుత్వం వైపు నుంచి ఎలాంటి స్పందన రాకపోవటం వారి పట్ల ప్రభుత్వం ఉన్న శ్రద్ధ అర్థం అవుతుందని అన్నారు. ప్రభుత్వం వారితో చర్చలు జరిపి తక్షణమే సమస్యలను పరిష్కరించాలని భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు.



## రెండో రోజుకు చేరిన గ్రామ దీపికుల సమ్మె

**వైరా మే 23 జనంసాక్షి**
వైరా రింగ్ రోడ్డు వద్ద గ్రామ దీపికలు సమస్యలు పరిష్కరించాలంటూ చేపట్టిన రిలే నిరాహార దీక్ష రెండో రోజుకి చేరుకుంది. గ్రామ దీపికల వేతనాల పెంపుదల తో పాటు ఉద్యోగ భద్రత కూడా కల్పించాలని దీక్షణ చేపట్టడం జరిగింది. గ్రామ దీపకులకు వేతనం పెంచి ప్రభుత్వం వారిని ఉద్యోగులుగా గుర్తించాలని ప్రతి గ్రామంలో గ్రామ దీపికలు మహిళా సమైక్యాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని, ప్రభుత్వ పథకాలను సైతం ప్రజలకు వివరిస్తున్నారని, గ్రామ దీపికల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని వేతనం పెంచాలని అన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాల విషయంలో గ్రామ దీపికలు పూర్తిస్థాయిలో ఆ పథకాల అమలను ప్రజలకు వివరించడంలో ముందున్నారని విషయాన్ని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గద్దె నీరజ, పద్మావతి, శైలజ ,నిర్మల ,మమత, తేజ, ప్రభావతి ,రమాదేవి, రాధా, మణి, మల్లేశ్వరి ,విజయలక్ష్మి ,స్రవంతి తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యానవన శాస్త్రవేత్తలచే రైతులకు అవగాహన

**మణుగూరు, మే 23 (జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం మణుగూరు మండలం చిన్న రావిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. టి. భరత్ పాల్గొని మాట్లాడారు. రైతులు మార్కెట్ లో డిమాండ్ ఉన్న వరి రకాలు ముఖ్యంగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు విడుదల చేసిన రకాలను ఎంచుకొని సాగు చేసుకోవాలని చెప్పారు. అలాగే రైతులు పోటీతత్వంతో మోతాదుకు మించి ఎరువులను వాడకం చెయ్యడం వలన భూసారం తగ్గిపోతుందని తెలిపారు. రాహుల్ రైతులు పచ్చి రొట్ట పైర్లను వేసుకొని నెల ఆరోగ్యన్ని కాపాడాలని కోరారు. అదేవిధంగా రైతులు ప్రతి ఒక్కరు ఫార్మర్స్ రిజిస్ట్రీ చేసుకోవాలన్నారు. రైతుల ఆదాయం పెరగాలంటే ఆయిల్ పామ్ పంటను వేసుకోవాలని సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ రాహుల్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్మణ్ రావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జమలాపురం ఆలయంలో స్వామి వారికి పూజలు

**ఎర్రుపాలెం, మే 23 (జనంసాక్షి):**
ఎర్రుపాలెం మండల పరిధిలోని జమలాపురం గ్రామంలో తెలంగాణ తిరుపతి గా ప్రసిద్ది చెందిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం తెల్లవారుజామున ఆలయ వేద పండితులు శ్రీనివాస్ శర్మ ఈవో కే జగన్ మోహన్ రావు ఆధ్వర్యంలో స్వామివారికి తెల్లవారుజామున



పంచామృతాలతో అభిషేకం పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో అలివేలుమంగమ్మ పద్మావతి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు పాల పొంగళ్ళు చేసి స్వామివారికి నివేదించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. శనివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్, విజయ దేవశర్మ, ఆలయ ప్రధానార్చకులు, ఉప్పల శ్రీనివాస్ శర్మ, మాజీ సూపరింటెంట్, విజయకుమారి, ఆలయ పూజారులు, సిబ్బంది, కృష్ణ ప్రసాద్, వంశీ, సోమయ్య, భక్తులు, పాల్గొన్నారు.

## డీలర్లు చట్టాలకు లోబడి వ్యాపారం చేయాలి

**మధిర, మే 23 (జనంసాక్షి):**
డీలర్లు అందరూ విత్తన చట్టం పురుగుమందుల చట్టం ఎరువుల చట్టం లకు లోబడి వ్యాపారం చేయాలని డీలర్లకు సూచించారు. మధిర రైతు వేదికలో మధిర మరియు ఎర్రుపాలెం మండలాల ఇన్పుట్ డీలర్లకు సమావేశం



నిర్వహించారు. వానాకాలం సమీపిస్తున్న సందర్భంగా డీలర్లు అందరూ విత్తనాలను మంచి కంపెనీల నుంచి తెప్పించి రైతులకు అమ్మాలని దానికి సంబంధించిన ఇన్వాయిసులు ప్రిన్సిపాల్ సర్టిఫికెట్లు మరియు గ్రో అవుట్ రిజల్ట్స్ దగ్గర పెట్టుకోవాలని స్టాక్ రిజిస్టర్ లను ప్రతిరోజు అప్డేట్ చేయాలని డీలర్లకు సూచించారు. రైతుల ప్రయోజనార్థం రైతులకు అమ్మేటువంటి విత్తనాల గుణగణాలను రైతులకు వివరించాలని మరియు రైతులకు సరియైన రీతిలో గైడెన్స్ ఇవ్వాలని కోరారు. ప్రతి నెల 5వ తారీఖున ఫ్యామిలీలో విత్తన స్టాక్ రిపోర్టును అప్డేట్ చేయాలని ఏ డి ఏ డీలర్లకు ఆదేశించారు. ఎరువులకు సంబంధించిన ఓ ఫార్ములను లైసెన్స్ లో పొందుపరచుకోవాలని మరియు పురుగుమందులకు సంబంధించిన ప్రిన్సిపాల్ సర్టిఫికెట్లు లైసెన్స్ లో పొందుపరచుకోవాలని డీలర్లను ఆదేశించారు. ఎక్స్పైర్ స్టాక్ ఉన్నట్లయితే సపరేట్గా ఉంచి ఎక్స్పైర్ స్టాక్ నాట్ ఫర్ సేల్ అని బోర్డు పెట్టాలని డీలర్లకు సూచించారు. లైసెన్సులను కనిపించే విధంగా డిస్ప్లే చేయాలని మరియు స్టాక్ బోర్డులను ప్రతిరోజు అప్డేట్ చేయాలని తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను ఎరువులను పురుగుమందులను మాత్రమే సరఫరా చేయాలని ఎవరైనా నిబంధనలను అతిక్రమించినట్లయితే వారి మీద చర్యలు తీసుకోబడుదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధుర సాయి దీక్షిత్ ఎర్రుపాలెం ఏవో సాయి శివ పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు సమరయోధుల తరహా పెన్షన్లు ఇవ్వాలి: న్యూ డెమోక్రసీ డిమాండ్

**చండ్రుగొండ, మే 23 (జనంసాక్షి):**
తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు స్వతంత్ర సమరయోధులకు ఇచ్చిన విధంగా పెన్షన్లు మంజూరు చేయాలని సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఎస్.కె. ఉమర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో దాదాపు 1200 మంది విద్యార్థులు ఆత్మబలిదానాలు చేశారని, ఎంతో మంది ఉద్యమకారులు కేసులు, నిర్బంధాలు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. స్వతంత్ర పోరాటంలో పాల్గొని దేశానికి స్వాతంత్ర్యం సాధించిన సమరయోధులకు ప్రభుత్వం కల్పించిన సౌకర్యాల మాదిరిగానే తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు కూడా సమర యోధుల పెన్షన్లు, ఇండ్లు, ఇళ్ల స్థలాలు మరియు ఇతర అన్ని రకాల సంక్షేమ సౌకర్యాలు కల్పించాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మండలాల వారీగా సర్వే నిర్వహించి, ఉద్యమ సమయంలో కేసులు ఎదుర్కొన్న ప్రతి ఒక్కరికి తెలంగాణ ఉద్యమకారుల పెన్షన్లు మంజూరు




చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ కార్యదర్శి వరికోటి వెంకటరావు, తేజావత్ భీముడు, కిషన్, బానోతు వీరన్న, దుంప అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు తమ విద్యుత్ మోటార్ లను భద్రపరుచుకోగలరు: ఎస్ఐ సైదిరెడ్డి

**నేరేడుచర్ల మే 23 (జనంసాక్షి):**



ప్రస్తుతం ఎండాకాలం కావటం వలన ఎవరైనా రైతులు, తమ యొక్క వ్యవసాయ పొలాల వద్ద విద్యుత్ మోటార్ లు ఉంచినట్లైతే, అవి దొంగతనము జరిగే అవకాశం ఎక్కువగా ఉన్నందున, ఇట్టి విషయాన్ని గమనించి రైతులు తమ విద్యుత్ మోటార్ లను భద్రపరుచుకోగలరు. నేరేడుచర్ల ఎస్ఐ సైదిరెడ్డి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొలాల్లో వరి కొయ్యలు, వ్యవసాయ వ్యర్థాలకు నిప్పు పెట్టడం వల్ల భూసారం తగ్గిపోవడమే కాకుండా, విద్యుత్ మోటార్లు, గడ్డివాములు దగ్ధమై రైతులకు భారీ ఆర్థిక నష్టం కలుగుతుంది. వడగాల్పుల కారణంగా మంటలు వేగంగా వ్యాపించే ప్రమాదం ఉన్నది, కనుక పంట వ్యర్థాలను కాల్చకుండా భూమిలో కలిపి సేంద్రియ ఎరువుగా వినియోగించాలి, ఎవరైనా ఇట్టి నిబంధలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకొనబడును. తెలిపారు.

# నాంపల్లి పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో రోడ్ ప్రమాద నివారణ సదస్సు



**నాంపల్లి,మే,23(జనంసాక్షి)**

నాంపల్లి బస్టాండ్ సెంటర్లో స్థానిక పోలీస్ శాఖ ఎస్సై కే లింగారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి రోడ్డు ప్రమాదాల నివారణకై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆటపాటలతో పోలీసుల కళాబృందం రోడ్డు భద్రత పట్ల జాగ్రత్తలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్సై మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. హెల్మెట్ లేకుండా రోడ్డు ప్రయాణం చేయొద్దన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని,అదేవిదంగా వేసవి దృష్ట్యా ఆభరణాలు ధరించి ఆరుబయట నిద్రించోద్దన్నారు. సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రేమ పేరుతో ఆడపిల్లలు మోసపోయి, తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేయొద్దన్నారు. ఆడపిల్ల పట్ల ఎవరైనా దురుసుగా ప్రవర్తిస్తే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ చంద్రారెడ్డి, చల్లవానికుంట గ్రామ సర్పంచ్ చందు నాయక్, నాంపల్లి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పానగంటి వెంకటయ్య, పోలీసు సిబ్బంది, పోలీసుల కళాబృందం, గ్రామ పెద్దలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టి ఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ

మునుగోడు, మే 23, (జనం సాక్షి)

మునుగోడులో 'తెలంగాణ రక్షణ సేన' పార్టీ జెండా పండుగ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తెలంగాణ మాధవక్క ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, భారీ ర్యాలీ నిర్వహించి పార్టీ జెండాను ఎగురవేశారు. రాష్ట్రంలో ఉచిత విద్య, వైద్యం అందించడమే తమ పార్టీ లక్ష్యమని ఆమె ప్రకటించారు. రానున్న రోజుల్లో అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ప్రజల, రైతుల సమస్యలను పట్టించుకోవడంలేదని మండిపడ్డారు . మునుగోడు నియోజకవర్గం లో అన్ని గ్రామాల సమస్యలన్నింటినీ పరిష్కరించేంతవరకు టిఆర్ఎస్ పార్టీ అండగా నిలిచి పోరాడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ మహిళా నాయకురాలు బొజ్జ లక్ష్మి ,పందుల జయసుధ, సాయి కృష్ణ ,సునీత, అనిత ,కల్పనా, సుశీల, నాగార్జున, వెంకట్ ,గోపాల్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# సీనియర్ సిటిజన్ మండల అధ్యక్షునిగా డాక్టర్ అంబాటి చెన్న కిష్టయ్య

## సీనియర్ సిటిజన్ మండల నూతన కమిటీ ఎన్నిక

**తుర్కపల్లి, మే 23( జనంసాక్షి)**



తుర్కపల్లి మండల కేంద్రంలో శనివారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ మండల నూతన కమిటీని జిల్లా అధ్యక్షుడు ఎర్రగుంట్ల వెంకటేశం ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల నూతన అధ్యక్షునిగా డాక్టర్ అంబటి చెన్న కిష్టయ్య, ఉపాధ్యక్షులుగా సింగిరెడ్డి నరసింహారెడ్డి, నక్క శ్రీశైలం, తునికి మహిరెడ్డి, పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా కొమ్మిరి శెట్టి నరసింహులు సంయుక్త కార్యదర్శిగా పలుగుల దశరథ, ప్రచార కార్యదర్శిగా సిద్ధి రామాచారి, కోశాధికారులుగా పోరెడ్డి మహిపాల్ రెడ్డి, ఆకుల బాలరాజు, సభ్యులుగా గొల్ల కేతమ్మ, కోడూరి ఆంజనేయులు, కసిరబోయిన గోపాల్ ,గడిపె ఇస్తారి, దిరావత్ బిచ్చు, ముఖ్య సలహా అధికారిగా పడాల చంద్రం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ పిల్లలను కని, పెంచి ప్రయోజకులుగా ఎదగడానికి సర్వశక్తులు ధారపోసిన తల్లిదండ్రులను జీవిత చరమాంకంలో ఆ పిల్లలు వారిని అవమాన పరుస్తూ, నిత్యం వేధింపులకు గురి చేస్తున్నారని ఇది అత్యంత బాధాకరమైన విషయం అని అన్నారు. వయోవృద్ధులు తమ పిల్లలనుండే కాకుండా సేవకులు ఇరుగుపొరుగు వారి నుండి వేధింపులకు గురవుతున్నారని అన్నారు. ఆస్తుల కోసం వేధింపులకు గురి చేస్తున్నారని పోషణ చేయకుండా గురి చేస్తున్నారని, వైద్య చికిత్సల ఖర్చు పెట్టకుండా వేధింపులకు గురి చేస్తున్నారని ,ఇతర కారణాల వల్ల వేధింపులు గురి చేస్తున్నారని, ఇట్టి నివారణకు వేధింపులకు గురైన వయోవృద్ధులకు సంఘం అనేక విధాలుగా తోడ్పడుతుందని అన్నారు. కుటుంబ సభ్యులు వయోవృద్ధుల పట్ల శ్రద్ధ తీసుకోవాలని, వారి అవసరాలను తీర్చాలని సమాజంలో వయోవృద్ధుల పట్ల గౌరవం అవగాహన పెంచాలని వేధింపులకు గురి అయిన వయోవృద్ధులకు సహాయం చేయడానికి వారిని రక్షించడానికి చర్యలు తీసుకోవాలని, వయోవృద్ధుల వేధింపులకు వ్యతిరేకంగా చట్టాలను ప్రతిష్టంగా అమలు పరచాలని కోరారు. వయోవృద్ధుల సంరక్షణ చట్టం 2007 నిబంధనలు, నేర నివారణ చట్టం 1983 ప్రకారం చర్యలు తీసుకోబడునని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సాదినేని దశరథ, మండలంలోని వివిధ గ్రామాల సీనియర్ సిటిజన్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల బంగారు భవిష్యత్తు.

నేరేడుచర్ల మే 23 (జనంసాక్షి):

ప్రభుత్వ పాఠశాలలలో నమోదు పెంచేందుకు మే 14వ తేదీ నుండి తల పెట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా నేరేడుచర్ల మండలం,కల్లూరు గ్రామంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మండల అభివృద్ధి అధికారి సోమ సుందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్య అందిస్తున్నారనీ, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తారనీ, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు,యూనిఫామ్,లతో పాటుగా,నాణ్యమైన మధ్యాహ్న భోజనం, ఉదయం రాగిజావ,వారానికి మూడుసార్లు కోడిగుడ్లతో కూడిన పౌష్టికాహారం అందిస్తారనీ, విశాలమైన తరగతి గదులు, పెద్ద ఆటస్థలం, డిజిటల్ విద్య, మంచి పుస్తకాలతో కూడిన గ్రంథాలయం, పరిశుభ్రమైన తాగునీటి వసతి, బాల బాలికలకు ప్రత్యేకంగా మరుగుదొడ్లు ఉన్నాయనీ, ప్రభుత్వ పాఠశాలలలో అన్ని సౌకర్యాలను కల్పిస్తుందనీ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్చాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ కర్మ్యులర్ అంశాలతో పాటు, కంప్యూటర్ విద్య, రోబోటిక్స్, ఓరిగామి, క్రాఫ్ట్, క్రీడలు,తదితర అంశాలలో విద్యార్థులకు శిక్షణ ఇస్తామనీ, జడ్.పి.హెచ్.ఎస్ పెంచికల్ దిన్నె పిల్లల సమగ్రాభివృద్ధికి, సమతుల మానసిక వికాసానికి కృషి చేస్తుందనీ, నాణ్యమైన మానవవనరుల తయారీ కోసం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్చి తద్వారా పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ప్రధానోపాధ్యాయులు ఎల్ శ్రీనివాసరావు కోరారు. పలువురు విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల గురించి ఆంగ్లంలో మాట్లాడి గ్రామ ప్రజలను ఆకట్టుకున్నారు. తరువాత కరపత్రాలు పంపిణీ చేస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొందరు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాఘవరెడ్డి, అనిల్ కుమార్, సైదులు, లింగయ్య,వివిధ రాజకీయ పక్షాల నాయకులు,యువజన సంఘాల నాయకులు, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# రామన్నపేటలో ఘనంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు

**రామన్నపేట, మే 23 (జనంసాక్షి):**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు , భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలను శనివారం రామన్నపేట పట్టణ కేంద్రంలోని స్థానిక సుభాష్ సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా డీసీసీ కార్యదర్శి కొత్తపల్లి అబ్రహం కుమార్, డిసిసి కార్యనిర్వాహక కార్యదర్శి గుండాల నరసింహ, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కందిమల్ల గోపాల్ రెడ్డి, స్థానిక సర్పంచ్ గరిక సత్యనారాయణ, భమిటిక శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బట్టే సంతోష్,పిట్ట రామ్ రెడ్డి,ఉపసర్పంచ్ మోటే రమేష్, మోటే మహేష్, ఎండి నాసర్, సాల్వేరు అశోక్, దిండిగల సత్తయ్య,వనం చంద్రశేఖర్, సంగిశెట్టి సుదర్శన్, అయ్యాడపు నర్సిరెడ్డి,ఎండి అక్రమ్, గోదాసు శ్రీమన్నారాయణ, బత్తుల నవీన్ ఎ పరమేశ కుమార్, కొండ శేఖర్, గోగు హరిబాబు, నక్క యాదయ్య, మల్లం మల్లేష్,ఎండి రిజ్వాన్, ఎండి జానీ, చింతల కృష్ణ, చల్ల సత్య ప్రకాష్, మధ్యపురి ఐలయ్య, మేడి శంకరయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పనులను పరిశీలించిన సర్పంచ్ విక్రమ్



**రామన్నపేట, మే 23 (జనంసాక్షి):**

రామన్నపేట మండలంలోని ఇంద్రపాలనగరంగ్రామంలో శంకర్ గుట్ట దగ్గర జరుగుతున్న ఉపాధిహామీ పనులను స్థానిక సర్పంచ్ గర్దాస్ విక్రమ్ క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆయన కూలీలతో మాట్లాడారు. ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో పని ప్రదేశంలో కూలీలకు అన్ని సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఉపాధి హామీ కూలీలకు సరైన వేతనం లభిస్తుందా అని అడిగితెలుసుకున్నారు. ఉపాధిహామీ కూలీలకు సరైన వేతనం లభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులతో మాట్లాడారు. ఎండ తీవ్రత ఎక్కువ గా ఉండడం వలన ఉపాధిహామీ కూలీలు వడ దెబ్బకు గురి కాకుండా ఓ ఆర్ ఎస్ పాకెట్లను పంచారు. ఉపాధి హామీ పనులకు వచ్చే వాళ్ళు ఎండ నుండి ఉపశమనం పొందడానికి పల్చటి కాటన్ వస్త్రాలు ధరించి పనికి రావాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ నల్ల మంజుల, మాజీ ఉపసర్పంచ్ సింగణబోయిన జంగయ్య, బోనగిరి సంజీవ, ఉపాధిహామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# కనుల విందుగా ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణం

**కనగల్లు, మే 23 (జనంసాక్షి)**

మండలంలోని పొనుగోడు గ్రామంలో అంబేద్కర్ కాలనీలోని శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి 13వ కళ్యాణ వార్షికోత్సవము లో పండితులు పాల్గొని శాస్త్ర యుక్తంగా మొండి కత్తి రమేష్ సమక్షంలో వేదమంత్రాలను చదివి జమదగ్ని మహాముని-ఎల్లమ్మల దేవతామూర్తులకు పట్టు వస్త్రాలను అలంకరించి కళ్యాణాన్ని సాంప్రదాయ బద్దంగా నిర్వహించారు. ఆ దేవతామూర్తుల కళ్యాణాన్ని భక్తులు ఆనందంగా తిలకించి తలంబ్రాల బియ్యం పోశారు. కళ్యాణ మహోత్సవానికి ముందుగా డ పు చప్పులతో ఆలయాల తోరణాల అలంకరణ, జల బిందెలతో పుట్టదని, అమ్మవారి పుట్టుక చరిత్ర యక్షగానం చేపట్టారు. గణపతి పూజ అనంతరం కళ్యాణాన్ని జరిపి అమ్మవారికి ఇష్టమైన సూర్య బోనం సమర్పించారు. కాలనీవాసులు ఇంటింటి బోనాలను తీసి ఆలయం చుట్టూ మూడుసార్లు ప్రదక్షణం చేసి నైవేద్యం పెట్టారు. 6 వార్డు సభ్యురాలు మల్లె పెల్లి రామ లీల మల్లేష్ దంపతులు అమ్మవారికి పుస్తె మెట్టెలు అందజేశారు. కాలనీవాసులు ఆలయానికి వస్తువుల రూపేనా సహకరించి ఆలయ అభివృద్ధిలో భాగస్వాములైనారు. ఈ కార్యక్రమంలో 4 వార్డు సభ్యుడు మల్లేపల్లి పిచ్చయ్య, కాలనీ సభ్యులు మల్లెపల్లి బిక్షం, యాదయ్య, శంకర్, రమేష్, యాదయ్య, కృష్ణ, జీవన్, బిక్షపతి, కుమార్, మొండి కత్తి ముత్తయ్య, యాదయ్య, ముత్యాలు, బిక్షం , రాములు, నగేష్, లింగయ్య, శంకర్, అశోక్, శోభన్ సతీష్, శివ, రాజశేఖర్, వినోద్, ప్రవీణ్, సందీప్, సాయినాథ్, సాయిరాం, రాకేష్, నవీన్, అరుణ్, టెనిల్, కృష్ణ కాంత్, లోకేష్, ఆకాష్, మనీ కాంత్, సైదులు, రాములు, ఉమేష్, మధు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# బొట్యానాయక్ తండా రోడ్ మరమ్మత్తులు తక్షణమే చేపట్టాలి : జులకంటి

**జనంసాక్షి,మిర్యాలగూడ :**
మిర్యాలగూడ మండల పరిది లోని గూడూరు గ్రామం నుండి బొట్యానాయక్ తండా గ్రామ పంచాయతీ వరకు రోడ్ మరమ్మత్తు వెంటనే చేపట్టాలని మాజీ శాసనసభ్యులు, సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జులకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం నాడు బొట్యానాయక్ తండా గ్రామస్తులు, స్థానిక సిపిఎం నాయకులతో కలిసి బొట్యానాయక్ తండా నుండి మిర్యాలగూడ ఆర్డివో కార్యాలయం వరకు 6 కిలోమీటర్లు పాదయాత్ర చేసి ఆర్థివో కార్యాలయం లో డి ఎ ఓ శ్రీనివాసశర్మ కి వినతిపత్రం అందిచడం జరిగింది.. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గూడూరు హైవే నుండి బొట్యానాయక్ తండా వరకు రోడ్ గుంతలమయం గా మారి గ్రామ ప్రజల రాక పోకలకు ఇబ్బందిగా మారిందని,ఈ గ్రామం నుండి అనేకమంది చిరు వ్యాపారాల కోసం ఆకు కూరలు, కూరగాయలు,పాలవిక్రయాల కోసం ప్రతినిత్యం మిర్యాలగూడ మండల కేంద్రానికి వచ్చి వెళు ్తంటారని, పాఠశాల కి వెళ్లే విద్యార్థులు ఆటోల్లో ప్రయాణం సాగిస్తారని ఈ రోడ్డు గుంటలమయం గా మారడం తో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.




ఈ రోడ్ గతం లో మంజూరు అయ్యి కాంట్రాక్టర్ కి అగ్రిమెంట్ అయినా కూడా ఇంతవరకు పనులు ప్రారంభించలేదని, ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకు వచ్చినా పనులు ప్రారంభించలేదని, ఆర్ ఔబి అధికారులతో, కాంట్రాక్టర్ తో మాట్లాడి తక్షణమే పనులు ప్రారంభిచేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. 15 రోజులలో రోడ్ పనులు ప్రారంభించక పొతే నిరవదిక నిరాహార దీక్షలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో సిపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతుసంఘము జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు ,నూకల జగదీశ్ చంద్ర, సీఐటీయూ నాయకులు మల్లు గౌతంరెడ్డి, రవినాయక్, వినోద్ నాయక్, గుడూరు సర్పంచ్ బొగ్గారపు కృష్ణయ్య , బొట్యానాయక్ తండా సర్పంచ్ బానోత్ సాగర్ నాయక్, ఉపసర్పంచ్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## హైటెక్స్ లో పోచంపల్లి ప్రదర్శనకు సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానించిన యాదాద్రి కలెక్టర్ అనురాగ్ జయంతి

**యాదాద్రి, కరస్పాండెంట్ మే 23 (జనంసాక్షి)**
హైదరాబాద్ హైటెక్స్ లో జూన్ 5,6,7 తేదీలలో నిర్వహించనున్న పోచంపల్లి ప్రదర్శనకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆహ్వానించారు. కళను, హస్తకళను, సాంస్కృతిని ప్రతిభంభించే పోచంపల్లి దారంతో సాంప్రదాయ చేతితో నేయబడిన ప్రదర్శన రావాలని కోరుతూ ఆహ్వానం పత్రికను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తప్పక హాజరవుతానని తెలియజేశారు.

## మానవత్వం చాటుకున్న మబ్బు అబ్బాస్ ఫౌండేషన్

### నర్రంలా ఐలమ్మ కుటుంబానికి 5016/- రూపాయల ఆర్థికసాయం

**గుండాల మే 23 (జనం సాక్షి)**
యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోనీ అంబాల గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన నర్రంలా ఐలమ్మ ( 80) అనారోగ్యంతో అకాల మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ చైర్మన్ మబ్బు మహేష్ బాబు అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ మానవసేవే మాధవసేవ అనే నినాదంతో ఆపదలో ఉన్న కుటుంబాలకు అన్నా అంటే నేనున్నానంటూ సాగిపోతు ప్రజల గుండెల్లో గూడు కట్టుకుంటున్న మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ చైర్మన్ మబ్బు మహేష్ బాబు మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు. 5016/- రూపాయల ఆర్థిక సాయాన్ని అందించి మానవత్వం చాటుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జక్కుల రాణమ్మ యాదయ్య యాదవ్ ఉపసర్పంచ్ బీసు ప్రశాంత్,వార్డు సభ్యుడు పులిగిళ్ళ మహేష్, ఓఆ జాఫర్ నర్రంలా పెద్ద ఎల్లయ్య నర్సయ్య ,భిక్షం,భాష అంబాల నర్సయ్య ఫౌండేషన్ మండల ఇంచార్జి మల్లెపాక పరశురాములు ,మల్లెపాక మదన్ మోహన్,ఫౌండేషన్ సభ్యులు అల్వాల రాజు,పాలడుగు విష్ణు అల్వాల అశోక్,పాలడుగు మధు, పాల్గొన్నారు.



## కళ కళ కోసం కాదు.. ప్రజల కోసమే'..

### మోటకొండూరులో తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ!

**మోటకొండూరు, మే 23 (జనంసాక్షి):**
"కళ కళ కోసం కాదు.. కల ప్రజల కోసమే" అనే నినాదంతో ప్రజా చైతన్యమే లక్ష్యంగా పనిచేస్తున్న తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర నాల్గవ మహాసభల పోస్టర్‌ను శనివారం మోటకొండూరు మండల కేంద్రంలో ఘనంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా మే 25, 26 తేదీల్లో హైదరాబాద్ నగరంలో జరగనున్న రాష్ట్ర నాల్గవ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజానాట్యమండలి కార్యవర్గ సభ్యులు జీవికలపల్లి పాండు పాల్గొని ప్రసంగించారు. ప్రజల నుండి పుట్టిన కళను తిరిగి ప్రజల ప్రయోజనాల కోసమే ప్రదర్శించాలనే బలమైన సంకల్పంతో 1943 మే 25న బొంబాయి నగరంలో ఇండియన్ పీపుల్స్ థియేటర్ అసోసియేషన్ ఆవిర్భవించిందని ఆయన గుర్తుచేశారు. ఒకవైపు ప్రపంచాన్ని నాజీయిజం, యుద్ధ మేఘాలు కమ్మేస్తుండగా.. మరోవైపు భారతదేశంలో తెల్లదొరల ఆగడాలు, కరువు కాటకాలు ప్రజలను పట్టిపీడిస్తున్న విపత్కర సమయంలో ఐపీటీఏ జన్మించిందన్నారు. భారత స్వాతంత్ర పోరాటంలో ప్రజలను చైతన్యపరచడంలో ఈ సంస్థ అగ్రగామిగా నిలిచిందని కొనియాడారు. 1940వ దశాబ్దంలో ప్రారంభమైన ఈ సాంస్కృతిక ఉద్యమం.. భారతీయ సినిమా రంగాన్ని కేవలం వినోద సాధనంగానే కాకుండా సామాజిక చైతన్య సాధనంగా మార్చడంలో కీలక పాత్ర పోషించిందని వివరించారు. ఈ సుదీర్ఘ పోరాట స్ఫూర్తితోనే ఇప్పుడు తెలంగాణ ప్రజానాట్యమండలి ముందుకు సాగుతోందని, హైదరాబాద్ మహాసభలను అందరూ జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మోటకొండూరు ప్రజానాట్యమండలి మండల నాయకులు బీరకాయల ఈశ్వర్, దామర లక్ష్మి, సునీల్ కుమార్, బోలగాని అశోక్, బీరకాయల మధు, ఎండి హాజీ మస్తాన్, ఎండి గుంశీ తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి చేయూత అందించిన స్నేహితులు



**గరిడేపల్లి, మే 23 (జనం సాక్షి):**
పొనుగోడు గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ కుటుంబానికి పదవ తరగతి బ్యాచ్ మిత్రులు సహాయ సహకారాలతో ముప్పైవేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా చామకూరి అంజయ్య మాట్లాడుతూ మీ కుటుంబానికి ఎప్పుడు ఏ ఆపద వచ్చినా మాకు చెప్పండి మేమంతా మీ కుటుంబానికి అండగా ఉంటాం అని భరోసా ఇచ్చారు. ఈ సహాయం బాధిత కుటుంబానికి కొంత ఊరటనిచ్చింది.ఈ కార్యక్రమంలో చామకూరి అంజయ్య, నందిపాటి శ్రీను, పంగ నాగయ్య, మంగ సైదులు, కానుగు గురుస్వామి, బత్తిని విజయ్, బండి నాగయ్య, మద్దిమడుగు అరవింద్, రణపంగు వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గామాత లారీ డ్రైవర్ అసోసియేషన్ ఆర్థిక సహాయం..

**సంస్థాన్ నారాయణపురం. మే 23.(జనంసాక్షి ):**
యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన లారీ డ్రైవర్ ఎర్రోళ్ల మల్లేష్ ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ జరిగి మోకాలు విరగడంతో విషయాన్ని తెలుసుకున్న తోటి డ్రైవర్స్ శ్రీ దుర్గామాత లారీ డ్రైవర్ అసోసియేషన్ వారు ఎర్రోళ్ల మల్లేష్ ని పరామర్శించి 56,000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాలాంటి డ్రైవర్స్ కి ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు దుర్గామాత లారీ డ్రైవర్స్ అసోసియేషన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గా మాత లారీ డ్రైవర్స్ అసోషియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పేదల ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్

### గేట్ కారేపల్లి లో మహిళలకు చీరల పంపిణి

**కారేపల్లి, మే23(జనసాక్షి) :**
రాష్ట్రంలో ఉన్నది పేదల ప్రభుత్వమని పేదల ప్రతి అవసరాన్ని కాంగ్రెస్ సర్కార్ తీర్చే పనిలో ఉందని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాసు నాయక్ అన్నారు. శనివారం రాత్రి కారేపల్లి మండలం గేట్ కారేపల్లి లో గుడిపూడి తిరుమలరావు ఆధ్వర్యంలో వెయ్యి మంది మహిళ లకు చీరల పంపిణి చేపట్టారు. గుడిపూడి వెంకట రావమ్మ జ్ఞాపకార్థం నిర్వహించిన కారేపల్లి, కామేపల్లి మండలాల స్థాయి క్రికెట్ పోటీలలో విజేతలకు బహు మతుల ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ సంద ర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల సాధికారిత దిశగా సంక్షేమ పథకాల ను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. 10 ఏండ్ల టిఆర్ఎస్ పాలనలో మహిళలు వివక్షతకు గురై నారన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్ సౌకర్యం, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లను మహిళలకు ఇస్తుందన్నారు. ఉచిత రేషన్ బియ్యాన్ని తినకుండా అమ్మకానికి పెట్టారని, నేడు సన్నబియ్యం పంపిణితో ప్రతిరేషన్ కార్డుదారులు సన్నబియ్యం తింటున్నారని అన్నారు. కేసీఆర్ తెలంగాణ ప్రజలపై రూ.8 లక్షల కోట్లు అప్పుపెట్టిపోయాడని వాటిని సర్దుబాటు చేస్తూ సంక్షేమం,అభివృద్ధికి ఆటంకం లేకుండా రేవంత్ రెడ్డి చేస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు ఉండకూదని, మరో ఏడాదిలో రేకులు, గుడిసెలు లేని పల్లెలు కనపడతాయన్నారు. గేటుకారేపల్లికి చెందిన గుడిపూడి తిరుమలరావు సేవాపరుడని అతని నాయకత్వంలో 1000 మంది మహిళలకు చీరలు పంపిణి చేయటం, యువతన ఆకర్షించి వారికి క్రీడాపోటీలు నిర్వహించటం అభినందనీయ మన్నారు. ఈకార్యక్రమంలో కారేపల్లి సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షులు భూక్య రంజిత్ కుమార్, ఎల్లయ్య, డీసీసీ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, నాయకులు అడ్డగోడ ఐలయ్య,



నర్సింగ్ శ్రీనివాసరావు, పెద్దబోయిన ఉమాశంకర్, అనీఫ్, సామినేని తిరుపతయ్య, గుడిపూడి నర్సయ్య, జక్కుల కుమార్, పావని, వద్దె అనంతరామయ్య, కడియాల సుధాకర్, సర్పంచ్ లు మేదరి వీరప్రతాఫ్, అంగోత్ మత్రు, ఈసం మోతీరస్వామి,బానోత్ హిరాలాల్, బానోత్ బాలు, వద్దె సులోచన రంగారావు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం కప్ విజేతలకు బహుమతులు

## జాబ్ మేళా ఎంపికైన వారికి నియామక ఉత్తర్వులు : కలెక్టర్ బి.చంద్ర శేఖర్

**నల్లగొండ ప్రతినిధి,మే 23,(జనంసాక్షి):** యువత స్వయం ఉపాధితో తమ కాళ్లపై తాము నిలబడేందుకు ప్రభుత్వం నైపుణ్యాభివృద్ధి శిక్షణలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. ప్రజా పాలన ? ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహించిన యువజన వారోత్సవంలో భాగంగా యువతకు విస్తృత అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.శనివారం నల్గొండలోని ఉదయాదిత్య భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం కప్ క్రీడల్లో విజయం సాధించిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేసి, జాబ్ మేళాలో ఎంపికైన యువతకు నియామక ఉత్తర్వులు అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో 25 నుంచి 30 ఏళ్ల మధ్య వయస్సు గల యువత పెద్ద సంఖ్యలో ఉండటం భారతదేశానికి గొప్ప ఆస్తి అని అన్నారు. యువతను స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. యువతలో ఫిట్‌నెస్‌పై అవగాహన పెంచేందుకు ఫిట్ తెలంగాణ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు.నల్గొండలో న్యాక్ సెంటర్, సెట్విన్ సెంటర్, ఇందిరా మహిళా శక్తి కేంద్రాల ద్వారా యువతకు కెరీర్ మార్గదర్శకత్వం మరియు నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. వ్యాపారం ప్రారంభించాలనుకునే యువతకు ఎంఎస్‌ఎంఈ ద్వారా రూ.1 కోటి నుంచి రూ.5 కోట్ల వరకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని తెలిపారు.యువత సమాజ





అవసరాలను అర్థం చేసుకుని నిరంతరం నేర్చుకుంటూ ముందుకు సాగాలని సూచించిన కలెక్టర్, ముఖ్యంగా ఆర్థిక క్రమశిక్షణ అవసరమని చెప్పారు. ఎంత సంపాదించాం, ఎంత పొదుపు చేశాం, ఎంత ఖర్చు చేశాం అనే అంశాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించిన ఆయన, మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా, చాటింగ్ వంటి వాటిపై సమయాన్ని వృథా చేయకుండా లక్ష్యసాధనపై దృష్టి పెట్టాలని సూచించారు. యువత డ్రగ్స్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాల వినియోగంపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని పిలుపునిచ్చారు.అనంతరం సీఎం కప్ రాష్ట్ర స్థాయి హాకీ పోటీల్లో తొలి స్థానం సాధించిన జట్టును కలెక్టర్ అభినందించారు. అలాగే కిక్ బాక్సింగ్, అథ్లెటిక్స్, వాలీబాల్, ఫుట్‌బాల్ తదితర క్రీడల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను సత్కరించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, అదనపు ఎస్పీ రమేష్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి అక్బర్ అలీ, కోచ్ శంభు లింగం, వివిధ కోచ్‌లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**యాదగిరిగుట్ట మే 23 (జనంసాక్షి)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య ఆధ్వర్యం లో తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా శనివారం రోజు యాదగిరిగుట్టలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మున్సిపల్ మహిళ కార్మికులకు, చీరలు పంపిణీ, చేయడం జరిగింది. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు ఎల్లప్పుడూ పేదలకు అండగా నిలుస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నాయకుడిగా గుర్తింపు పొందారని అన్నారు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు మరియు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.




# నిరుపయోగంగా నీటి ట్యాంకు.. గ్రామ సర్పంచ్ పర్యవేక్షణ కరువు..

**చింతపల్లి, మే 23(జనం సాక్షి)**

చింతపల్లి మండలం బోత్య తండా గ్రామపంచాయతీ పరిధిలోని కొత్త మాన్సింగ్ తండాలో తీవ్ర నీటి సమస్య నెలకొంది. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఇటీవల నీటి ట్యాంకు నిర్మాణం చేపట్టినప్పటికీ, ఇప్పటివరకు ట్యాంకుకు సరైన క్యూరింగ్ చేయకపోవడంతో పాటు అందులో నీటిని నింపే ప్రయత్నం కూడా చేయడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామపంచాయతీ పరిధిలోని ఇతర మూడు తండాలకు మాత్రమే కరువు పనులు నిర్వహిస్తూ, మాన్సింగ్ తండాను మాత్రం కావాలనే నిర్లక్ష్యం చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. తాగునీటి సమస్య రోజురోజుకు తీవ్రమవుతున్నప్పటికీ గ్రామ సర్పంచ్ పట్టించుకోవడం లేదని వారు విమర్శిస్తున్నారు. ప్రస్తుతం సర్పంచ్ హైదరాబాద్లో ఉన్నారని, వెంటనే గ్రామానికి వచ్చి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని, తండాకు సమాన న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.మంచినీటి అవసరాల కోసం ట్యాంకు నిర్మించి,తాగునీటి సమస్య రోజురోజుకు తీవ్రమవుతున్నప్పటికీ గ్రామ సర్పంచ్ పట్టించుకోవడం లేదని కొత్త హేము నాయక్ అన్నారు. ప్రస్తుతం సర్పంచ్ హైదరాబాద్ లో ఉన్నాడు, వెంటనే గ్రామానికి వచ్చి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాడు.అదేవిధంగా గ్రామపంచాయతీ పరిధిలోని కొన్ని తండాలలో కరువు పనులు కొనసాగుతుండగా, మాన్సింగ్ తండాకు మాత్రం ఉద్దేశపూర్వకంగా పనులు నిలిపివేశారని ఆరోపిస్తున్నాడు..





# రైతు -కూలీల గొంతుక ఏ.ఐ.కే.ఎం.ఎస్

## - ఏ.ఐ.కే.ఎం.ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి డేవిడ్ కుమార్

**మునగాల, మే 23 (జనంసాక్షి):** అఖిల భారత రైతు -కూలీ సంఘం (ఏ.ఐ.కే.ఎం.ఎస్) కోదాడ డివిజన్ 7వ మహాసభ మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత రైతు -కూలీ సంఘం అరుణ పతకాన్ని డివిజన్ అధ్యక్షులు మేకల కనకారావు ఆవిష్కరణ చేశారు. అనంతరం డివిజన్ ప్రధాన కార్యదర్శి నాగయ్య రైతు -కూలీ ఉద్యమంలో అమర వీరులకు సంతాప తీర్మానం ప్రవేశపెట్టడంతో ప్రతినిధులు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి డేవిడ్ కుమార్ మహాసభకు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ, దేశంలో వ్యవసాయ రంగాన్ని పూర్తిగా పాలకులు విస్మరించారని అన్నారు. దేశానికి అదికార మార్పిడి జరిగి 79 ఏండ్లవుతున్న నేటికీ రైతు పండించిన పంటకు మద్దతు ధర లేదని అన్నారు. రైతు పండించిన పంటకు రైతు ధర నిర్ణయించే హక్కు కోసం ఏ.ఐ.కే.ఎం.ఎస్ పోరాడుతుందని అన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను మధ్య దళారులు తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు కొనుగోలు చేస్తున్న ఉత్పదక (ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు, వ్యవసాయ పనిముట్లు) ధరలకంటే పండించిన పంటకు తక్కువ ధర ఉన్నదని అన్నారు. అతిపెద్ద పారిశ్రామిక వేత్త అదానీ ఆదాయం ఒకే రోజుకి 16 వందల కోట్లు ఉన్నదని, కష్టపడే రైతుకు మాత్రం ఆత్మహత్యలే మిగులు తున్నాయని అన్నారు. సామ్రాజ్యవాద విత్తన పరిశ్రమలు రైతులను దోపిడి చేస్తున్నాయి అన్నారు. రైతు-కూలీల కుటుంబాలు దివాలితీసి కుటుంబ పోషణ భారంగా ఉన్నదని అన్నారు. భూమిలేని నిరుపేదలందరికి భూ పంపిణి జరగాలని అన్నారు. భారత దేశంలో భూ సంస్కరణలు జరగాలని అన్నారు. మనదేశంలో ఉన్న సంపదను సామ్రాజ్యవాద దేశాలు తరలించుకు పోతున్నదని అన్నారు. నేడు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రైతు నల్లచట్టాలను, విత్తన, విద్యుత్ చట్టాలను ప్రజలపై బలవంతంగా రుద్దుతున్నారని అన్నారు. దేశంలో అనేక మంది చేతిలో పని లేక వలసలు వెళుతున్నారనీ. 2005లో వలసలను నివారించేందుకు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టం తీసుకువచ్చిందని, 16 కోట్లకు పైగా పేదలు ఉపాధి హామీ పనులకు వెళుతున్నారని, నేడు బీజేపీ ప్రభుత్వం పాత చట్టాన్ని ఎత్తివేసి వి బి జీ రాం జీ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడే విధంగా మార్చిందని అన్నారు. పేదల శ్రమను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టే మోడీ ప్రభుత్వ దివాలకోరు విధానాలపై రైతు -కూలీ ఉద్యమాలను తీవ్రం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభ గత ఉద్యమాలను సమీక్షించింది, భవిష్యత్ పోరాట కర్తవ్యాలను రూపొందించుకొన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.కే.ఎం.ఎస్ జిల్లా అధ్యక్షులు పోటు లక్ష్మయ్య, అరుణోదయ రాష్ట్ర కార్యదర్శి ఉదయగిరి, ఏఐకేఎంఎస్ డివిజన్ కమిటీ సభ్యులు గుండు నాగేష్, పొన్నం బ్రహ్మం, బూరగుమ్ముల కోటయ్య, వట్టెపు కోటయ్య, సాంబయ్య, లచ్చి నర్సు, గడ్డం సైదులు, ఎల్లావుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

